# ఘనంగా ముక్కాసాయి వికాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పుల్లంపేట, మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్, కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి తనయుడు యువనేత ముక్కాసాయి వికాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా మధ్యాహ్నం పుల్లంపేట బస్టాండ్ దగ్గర యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి, మరియు రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ చేత భారీ కేకును కట్ చేయించి వేడుకలుఘనంగా నిర్వహిం చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. పుల్లంపేట మండల టిడిపి అధ్యక్షులు ఆరె సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పోలిజగదీశ్వర్ రెడ్డి , వెంకటసుబ్బయ్య యాదవ్, తెలుగు మహిళా నాయకురాలు వాణి శంకర్, ఆకేపాటి సుధాకర్ రెడ్డి, మారోతు మల్లి, నరసాపురం సుబ్బన్న, పోలు ప్రేమ కుమార్ కర్ణంరాజ నాయుడు,కాపెర్ల వెంకటేష్ రెడ్డయ్య రెడ్డి, జీ.కే సుబ్బారెడ్డి, చిన్నం శివయ్య, జంధ్యం సుబ్రహ్మణ్యం, దేవరకొండ నవీన్, అణపాలచంద్ర తెలుగుదేశం,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతము చేశారు.

సూర్య
18వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శనివారం 22 ఫిబ్రవరి 2025 : పేజీలు 8

# కబ్జాలలో ఘనాపాటి... ఆకేపాటి

-దళితులను తొక్కి అందలం ఎక్కడం రాజకీయమా?

-దోచుకున్నది దాచుకున్నది ఎవరో ప్రజలకు తెలుసు

-దమ్ముంటే బహిరంగ చర్చకు సిద్ధమా? -ప్రజలకు అన్యాయం జరిగితే నో వాయిస్,,

-అప్పుడు లేని నోరు,,, ఇప్పుడు ఎందుకు ఆకేపాటి? -ఆక్రమణలు తొలగిస్తే ఉలుకెందుకు?

-త్వరలోనే దోచుకున్న వారి భరతం పడతాం,,,-వైసిపి అవినీతిపై టిడిపి అలుపెరగని పోరాటం

-చమర్తి జగన్ మోహన్ రాజు,,,







**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఆకేపాటి కబ్జాలలో ఘనాపాటి అని, అమాయకులైన దళితులను పావుగావాడి కోట్ల రూపాయల భూములను దోచుకోవడమే కాకుండా, వారిని తొక్కిమరి రాజకీయంలో ఎదిగారని, రాజంపేట నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు అకేపాటికి నోవాయిస్ అని, కబ్జాలం తొలగిస్తే ఎక్కడలేని వాయిస్ వస్తుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు వైకాపా నాయకుల తీరుపై ధ్వజమెత్తారు. శుక్రవారం రాజంపేట పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో ఆయన మిగతా 2లో

## బాధితులకు అభయ హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

**-చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట, మేజర్ న్యూస్:** ఆర్థికంగా ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతున్న బాధితులకు అభయ హస్తము లా ముఖ్యమంత్రి సహాయ నధి ఉపయోగపడుతుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్. చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు రాజంపేట మండలం కూచివారిపల్లెకు చెందిన తలపలేని వీరయ్య నాయుడు గారికి 1,16,952 మరియు బోయినపల్లె మదన గోపాలపురం గ్రామపంచాయతీ చెందిన ఉప్పుటూరు రాజన్న గారికి 70,300 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు చమర్తి జగన్ మోహన్ రాజు అందించారు. పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళుతున్నారని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలన్నారు. పేదరికం లేని సమాజం నిర్మించడం ఎలక్షన్లో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు.



## యూరియా అమ్మకాల్లో చేతివాటం ప్రదర్శిస్తున్న డీలర్లు

-ఒక్కో బస్తా రూ.350 వరకు విక్రయిస్తున్న డీలర్లు....

-రైతు భరోసా కేంద్రాలల్లో కనిపించని యూరియా అనవాళ్లు

-విధిలేని పరిస్థితుల్లో ఎరువుల డీలర్లను ఆశ్రయిస్తున్న రైతులు




**చాపాడు మేజర్ న్యూస్ :** ఏరువుల అమ్మకాల్లో అధికారుల నిఘా, పర్యవేక్షణ పూర్తిగా కొరవడడం రైతులకు శాపంగా మారింది. ప్రధానంగా మార్కెట్లో యూరియా ధరకు రెక్కలొచ్చాయి. ఎమ్మార్పీ (గరిష్ఠ ధర) అమలు కావడం లేదు. ధర పెంచి విక్రయిస్తూ ఎరువుల డీలర్లు రైతుల జేబులను లూటీ చేస్తున్నారు. ఒక్కో యూరియా బస్తా (50 కిలోల)కు ఎమ్మార్పీ రూ.267 ఉంటే రూ.320 నుంచి రూ.350 వరకు విక్రయిస్తున్నారు. యూరియా విక్రయాల్లో ఓపెన్గా ఎమ్మార్పీ ఉల్లంఘన జరుగుతున్నా, నియంత్రించాల్సిన వ్యవసాయ శాఖ ప్రేక్షకపాత్ర వహిస్తుండడం తీవ్ర విమర్శలకు తావిస్తున్నది. ఒక్కో యూరియా బస్తాకు ఎమ్మార్పీ కంటే అదనంగా రూ.50 నుంచి రూ.80 వరకు రైతుల నుంచి గుంజుతున్నారు. మైదుకూరు నియోజకవర్గం లోని మైదుకూరు, చాపాడు, దువ్వూరు, ఖాజీపేట మండలాల్లో ఇటీవలి కాలంగా మిగతా 2లో

## బాలికల పాఠశాల బాత్రూంలో వెదజల్లుతున్న దుర్వాసన

**-ఆగిన మురికి నీరు ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, టీచర్లు**

**వేంపల్లె మేజర్ న్యూస్ :**జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఉన్న బాత్రూల్లో దుర్వాసన వెదజల్లుతున్నది. దీంతో పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు బాత్రూంలోకి వెళ్లేలేక ఇబ్బందులు పడుతున్నారు. బాత్రూంలో ఉన్న పైపులు బ్లాక్ కావడంతో నీరు అంతా బాత్రూంలోనే నిలిచిపోవడం జరిగింది. దీంతో తరగతి గదుల్లోకి బాత్రుంలో నుండి దుర్వాసన మిగతా 2లో



## ప్రజాసేవలో ముక్కా కుటుంబం : ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**రైల్వే కోడూరు (రూరల్ ) మేజర్ న్యూస్:** తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజాసేవలో యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఎదుగుతున్నారని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ అన్నారు. శుక్రవారం కుడా చైర్మన్ ,రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి జన్మదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత కల్పించి తన తండ్రి ముక్కా రూపానంద రెడ్డి ఆశయాలకు అనుగుణంగా రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచాలని తపన ముక్కా సాయి వికాస్ రెడ్డిలో ఉందని అరవ శ్రీధర్ అన్నారు. ఇప్పటికే రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచేందుకు తన రాజకీయ గురువు ముక్కారూపానందరెడ్డి శ్రీకారం చుట్టి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా నిలుపుతున్నారని శ్రీధర్ అన్నారు. శుక్రవారం పేదల ఆశాజ్యోతి, నిరాశ్రయుల ఆదర్శవంతుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి జన్మదినానికి రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ప్రజలు చూపిస్తున్న ఆదరణ మరువరానిదని ముక్కా కుటుంబం అంటే అభివృద్ధికి మంచికి పేరు అని శ్రీధర్ అన్నారు. కోడూరు పట్టణంలోని అమ్మవారి శాలలో రక్తదాన శిబిరం, టోల్ గేట్ లోని బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమాలు ఎంతోమందికి ఏర్పాటు చేసి ముఖ్యంగా ఆటోనగర్ డెవలప్మెంట్ కొరకు సాయి వికాస్ రెడ్డి ఆటో కార్మికులను ఆదుకుంటున్నారని ఆటోనగర్ అధ్యక్షులు మెదురు లోకనాథం ఆచారి, పాలెం బాను లు ఘనంగా సన్మానించడం ఎంతో ఆనందాన్నిచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంగంపేట నాయకులు తల్లెం రమణారెడ్డి, మాజీ సర్పంచ్ గడికోట సుబ్బరాయుడు, రవికుమార్ రాజు, ఉంగరాల బ్రదర్స్ , కంచిరాజు రామరాజు, హస్తి చందర్ రాజు, హేమరాజ్ నార్జాల, పోతురాజు నవీన్, కొప్పరపు అరవింద్ , ఉడుం శివారెడ్డి, అమర్, ముత్యాల కిషోర్, ఆకేపాటి సుకుమార్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి తోపాటు సుబ్బరామిరెడ్డి తిరుపతి శేఖర్, సుదర్శన్ రాజు తదితరులు పాల్గొని టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి ని గజమాలలతో శాలువాలతో తోను ఘనంగా సన్మానించారు.

## జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎక్సుటివ్ డైరెక్టర్ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర డైరెక్టర్



**కడప, మేజర్ న్యూస్:** మాల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయకుమార్ ఉమ్మడి కడప జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో ఉమ్మడి కడప జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎక్సుటివ్ డైరెక్టర్ రాజ్య లక్ష్మి ఏర్పాటు చేసిన సమావేశం లో ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అనితా దీప్తి ఉమ్మడి కడప జిల్లా ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఉమ్మడి కడప జిల్లా లోని మారుమూల గ్రామంలో ఎస్సీల సమస్యలను గురించి అనితా దీప్తి మాల కార్పొరేషన్ చైర్మన్ కు వివరించి, ఆ సమస్యల పరిష్కారం కొరకు అందరం కలసి కృషిచేయాలని కోరినారు.

## 3 కోట్లు విలువచేసే స్థలాన్ని డ్రిప్ ద్వారా ప్లాటు ప్రలకు పంపిణీ



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణం బత్యాల భవన్ లో మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయల్ రైల్వే కోడూరు మండలం ఉర్లగడ్డ పోడు అరుంధతి వాడకు చెందిన 102 మంది పేదలకు సుమారు మూడు కోట్ల విలువైన మూడు ఎకరముల తన సొంత భూమిని డిప్ రూపంలో ఒక్కొక్కరికి రెండున్నరసెంట్ చొప్పున అందజేశారు. ఈ డిప్ తీసిన లబ్ధిదారులందరికీ కేటాయించిన ప్లాట్ నెంబర్లతో అతి తొందర్లోనే రిజిస్టర్ చేసి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు.. ఈ సందర్భంగా ఉర్లగడ్డ పోడు అరుంధతి వాడికి చెందిన అందరూ ఆయన కు కృతజ్ఞతలు తెలిపారు.



## బాలికల పాఠశాల బాత్రూంలో వెదజల్లుతున్న దుర్వాసన

**(మొదటి పేజీ తరువాయి)**వెదజల్లుతున్నట్లు విద్యార్థులు అంటున్నారు. ట్యాంకులో నీరు లేక పోవడంతో బాత్రూల్లో నీరు రాక పోవడంతో బిందెలతో నీళ్ళు తెచ్చుకొని వాడుకొంటున్నట్లు విద్యార్థులు ఉపాధ్యాయులు వాపోతున్నారు. పైపులు బ్లాక్ అయిన విషయం పాఠశాల హెచ్ఎంకు తెలిపిన పట్టించుకోవడం లేదని విద్యార్థులు అంటున్నారు. బాత్రూంలో ఉన్న కుళాయిలు కూడ విరిగి



పోవడంతో ట్యాంకులో నీరు ఉన్న సమయంలో వృధాగా పోవడం జరుగుతున్నట్లు అంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బాత్రూంలో నీరు నిల్వ లేకుండా చేసి దుర్వాసన లేకుండా చేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## చేతివాటం ప్రదర్శిస్తున్న డీలర్లు

**(మొదటి పేజీ తరువాయి)**ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. మైదుకూరు నియోజకవర్గంలోని 5 మండలాల్లో రభీ సీజన్లో వరి నాట్లు వేసుకున్న రైతులు ఎక్కువ రేటు పెట్టి కొనాల్సిన పరిస్థితి తప్పడం లేదు, రైతులు ఇంకా కొద్ది రోజులపాటు యూరియాను వినియోగించే అవకాశం ఉంది. ఈ అక్రమ దందాకు వ్యవసాయశాఖలోని కొందరు అధికారుల సహకారం ఉందనే ఆరోపణలు రైతులు వ్యక్తపరుస్తున్నారు. రైతు భరోసా కేంద్రాలలో యూరియా కనుమరు గైనది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుభరోసా కేంద్రాలకు యూరియా తెప్పించాలని అలా లేని పక్షంలో డీలర్లు అమ్ముతున్న ధరను నియంత్రించి అసలు రేటుకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కబ్జాలలో ఘనాపాటి... ఆకేపాటి

**(మొదటి పేజీ తరువాయి)**పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేటకు అన్యాయం జరిగినపుడు, అన్నమయ్య డ్యాం తెగి పోయి అనేక ప్రాణాలు పోయిన,ఇప్పటికీ అనేక మంది గూడు లేక ఇబ్బంది పడుతున్న ఎంఎల్ఏ అకేపాటి అమర్నాథ్ రెడ్డి నోరు మెదపలేదని, ఆయన బినామీలు చట్ట విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలను అధికారులు తొలగిస్తే ఎక్కడ లేని బాధ కలుగుతుందని,అంటే అకేపాటికి రాజంపేట నియోజకవర్గ ప్రజల కంటే అక్రమ ఆస్తులే ముఖ్యమని స్పష్టంగా అర్థమవుతుంది రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఎద్దేవా చేశారు. దళితులను అడ్డం పెట్టుకొని రాజకీయంగా ఎదగడం, వారి పేరుతో ప్రభుత్వ భూములను దోచేయడం ఆకేపాటి సోదరులకు, వైకాపా నాయకులకు తెలిసినంతగా మాకు తెలియదని, ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణాలను తొలగిస్తే ఎక్కడలేని ఆవేదన ఎమ్మెల్యేకి వస్తుందని, మరి జిల్లా కేంద్రం విషయంలో, మెడికల్ కాలేజీ విషయంలో, అన్నమయ్య డ్యాం విషయంలో మరి ఎందుకు ఇంత ఆవేదన చెందలేదని, రాజంపేట అభివృద్ధిలో వెనుకబడి ఉన్న ఆకేపాటి వారు మాత్రం అభివృద్ధిలో వారి అధ్యక్షునితో పోటీపడుతున్నారని ఆయన తెలియజేశారు. అతి త్వరలోనే బినామీల పేర్లతో దోచుకున్న ప్రభుత్వ భూములను ఒక్క సెంటు కూడా వదలకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని, అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకుంటున్న వారిపై విమర్శలు చేస్తూ టిడిపి నాయకుల పై నోరు పారేసుకుంటే రాబోవు రోజుల్లో అక్రమార్కుల భరతం పడతామని ఆయన తెలియజేశారు.

### డేరాబాబా ఆశ్రమంలా ఆకేపాటి ఎస్టేట్

**-సురేష్ రాజు, గన్నె సుబ్బనరసయ్యనాయుడు**

డేరా బాబా ఆశ్రమం లా ఆకేపాటి ఎస్టేట్ ఉందని, లోపల జరిగే తతంగం ఎవరికీ తెలియదని, అధికారం అడ్డం పెట్టుకొని కోట్ల రూపాయల భూములను కాజేసి, ఒక సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సురేష్ రాజు, రూరల్ మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు విమర్శలు గుప్పించారు. శుక్రవారం నియోజకవర్గ మండల అధ్యక్షులతో కలిసి వారు వైకాపా దోపిడి పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ నాయకుడు వైజాగ్ రుషికొండలోని ఒక ప్యాలస్ ఉంటే, ఇక్కడ రాజంపేటలోని మరో రుషికొండలా ఆకేపాటి ఎస్టేట్ ఉందని, అవినీతి కోటను కూల్చే వరకు మేము నిద్రపోం అని, మసిపూసి మారేడు కాయ చెయ్యడంలో అకేపాటి దిట్ట అని,అక్రమ ఆస్తులు,కబ్జాలపై అకేపాటి విచారణకు సిద్ధమా అని వారు ప్రశ్నించారు.దొంగ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారనీ, అకేపాటితో పాటు వైసిపి నాయకుల అవినీతి కోటను కూల్చేవరకు నిద్రపోమని,అక్రమార్కులపై అధికారులు తీసుకుంటున్న చర్యలకు అండగా ఉంటామని రాజంపేట నియోజకవర్గ అన్ని మండలాల టీడీపీ అధ్యక్షులు,రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వైసిపి నాయకులను హెచ్చరించారు. రాజంపేట ఎంఎల్ఏ కి ప్రజల కంటే కబ్జాలు,బినామీలు, దౌర్జ్యనాలు, అక్రమాలు చేయడమే ముఖ్యమని, ఇన్ని రోజులు కట్టుకున్న అవినీతి కోట ఎక్కడ కూలిపోతుందో అని నానా హంగామా చేస్తున్నారని,కూటమి ప్రభుత్వంలోని అధికారులు ఆక్రమణలు కూలిస్తే దళిత డ్రామా ఆడుతున్న ఎమ్మెల్యే కు కొంచెం అయినా సిగ్గు ఉండాలని,ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ,బినామీల పేర్లతో కోట్ల రూపాయలు దళితులను అడ్డం పెట్టుకొని దోచుకున్న అకేపాటి కి టిడిపి నాయకులను,పార్టీనీ విమర్శించే అర్హత లేదని,అకేపాటికి చిత్తశుద్ధి ఉంటే అధికారుల నోటీసులకు సమాధానం చెప్పాలని,వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డికి అక్రమార్జన లో రాష్ట్రంలో నెంబర్ వన్ అయితే, ఆకేపాటి అమరనాథరెడ్డి రాజంపేట లో నెంబర్ వన్ అని,దోచుకున్నది దాచుకునేందుకు,బినామీల పేరుతో ఉన్న ఆస్తులను కాపాడుకునేందుకు ఆకేపాటి పడుతున్న తాపత్రయం చూస్తుంటే జాలి కలుగుతుందని, ఎవరు ఎన్ని నాటకాలు ఆడినా అవినీతి కోటను బద్దలుకొట్టే వరకు నిద్రపోమని, ఇప్పటికే ఎస్టేట్ల పేరుతో,కాలనీల పేరుతో కోట్ల రూపాయల విలువైన భూములను కాజేశారని, దోచుకున్న ప్రతి ఒక్కరికి తగిన శిక్ష పడే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మాజీ వ్యవసాయ కమిటీ చైర్మెన్ చమర్తి సురేష్ రాజు,మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,నందలూరు మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య,సిద్ధవటం మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి,సుండుపల్లె మండల కళ్ళె రెడ్డప్ప ఒంటిమిట్ట మండల అధ్యక్షులు,గజ్జల నరసింహారెడ్డి, వీరబల్లె మండల అధ్యక్షులు బాలు గోపాల్ రాజు,టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,సిద్ధవటం క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు, రాజంపేట క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దొంగ ప్రేమలు ఎందుకు?

**-టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్**

దోచుకునేందుకు దళితులు కావాలా, దళితుల భూములు కాజేసి, వారిని ఎదగనివ్వకుండా వారి భూములు ఆస్తులు కాజేసి విలాసవంతంగా జీవిస్తున్న ఆకే పాటి కి దళితుల గురించి మాట్లాడే అర్హత లేదని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.దళితులపై దొంగ ప్రేమలు కురిపిస్తూ, దళితులను అడ్డం పెట్టుకొని స్కూటీ నుండి బెంజ్ దాకా ఎదిగిన కుటుంబం ఆకేపాటి అమర్నాథ రెడ్డిదని, దళితులకు ఇచ్చిన భూములను అగ్రవర్ణాలు కాజేసి వాటిలో వ్యాపార సముదాయాలు నిర్మిస్తే అధికారులు వాటిని కూలిస్తే వైకాపా నాయకులకు వచ్చిన బాధేమిటో అర్థం కావడం లేదని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ రేవూరి వేణుగోపాల్ తెలియజేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితులకు అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే ఆకేపాటి దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని, మరి రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా, ముఖ్యంగా ఆకేపాడు ప్రాంతంలో ఎంతోమంది దళితుల కడుపు కొట్టి భూములు దోచుకున్నప్పుడు, వారి పేరుతో ఉన్న ఆకులను కుటుంబ సభ్యుల పేరుతో మార్చుకున్నప్పుడు ఎందుకు బాధపడలేదని, అసలు రాజకీయంగా ఆర్థికంగా ఎదిగేందుకే దళితులను వాడుకోవడం తప్పిస్తే , వైకాపా దళితులకు చేసిన మేలు ఏమీ లేదని, వారు అధికారంలో ఉన్నప్పుడు అనేకమంది దళితుల జీవితాలతో ఆడుకున్నారని, ఇప్పుడు వారి బినామీల ఆస్తులు ఎక్కడ పోతాయో అని దలితపై దొంగ ప్రేమ కురిపిస్తున్నారని ఆయన తెలియజేశారు.





# మాతృభాష,తల్లిప్రేమ గొప్ప అనుభూతినిస్తాయి

– ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కన్నతల్లిని మించిన దైవము,మాతృ భాషను మించిన మాధుర్యం మరొకటి లేవని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ అంత ర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా జరుపు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభాషల యందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరా యలు తెలిపార న్నారు. ప్రతి ఒక్కరూ తెలుగువాడిగా పుట్టినందుకు గర్వపడాలని మాతృభాష అందరికీ ఉగ్గుపాల వంటిదని అన్నారు. తెలుగు అధ్యాపకులు తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ తాళం బేడు సాయి శంకర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష యొక్క ప్రాశస్త్యం అంతర్జాతీయంగాగణనకెక్కిందన్నారు. పద్య విద్య కు,పట్టుకొమ్మ అవధాన విద్యకు ఆలవాలం తెలుగు భాష అని తెలుగు భాషలోని చందస్సు ఏ భాషలో కూడా లేవని ప్రపంచంలోనే ఏకైక గుంౖరకత్తు కలిగిన భాష ఒక్క తెలుగు భాషని అన్నారు. తెలుగు వారిగా జన్మించడం తెలుగు భాష మాట్లాడడం మన పూర్వజన్మ సుకృతమని వారు అన్నారు.ఈ కార్యక్ర మంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.రెడ్డప్ప రెడ్డి సీనియర్ అద్యాపకులు శివపార్వతి, శ్రీదేవి, మాలతి, రమణ,అధ్యాపక సిబ్బంది,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం



**కేవి పల్లి మేజర్‌న్యూస్ :** కోటిపల్లి లోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల నందు శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని తెలుగుభాషా సమితి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానా ఆచార్యులు ప్రసాదరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కవి,రచయిత వేంపల్లి అబ్దుల్ ఖాదర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం గురించి డాక్టర్ వేంపల్లి అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ మాతృభాష మానవ జాతికి మణిహారమని, మాతృభాష మాధుర్యం మనుగడకు మూలమని, మాతృభాష పై పట్టు సాధించినప్పుడే పరభాష పై కూడా పట్టు దొరుకుతుందని, మాతృభాష ప్రాముఖ్యతాన్ని తెలియజేశారు.తర్వాత కవి సరస్వతి శ్రీరాములు రాజు మాట్లాడుతూ మాతృభాష లేనిదే మానవ సమాజం అభివృద్ధి చెందదని మానవ సమాజం అభివృద్ధికి మాతృభాష మూలమని మాతృభాష నేర్చుకోవడం చాలా గొప్పదని అనేక కవితలు పాటల ద్వారా మాతృభాష గొప్పదనాన్ని తెలియజేశారు. తరువాత తెలుగు భాషా సమితి అధ్యక్షులు మరియు పీలేరు మండల క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కవి మురళీధర్రాజు మాట్లాడుతూ మాతృ భాష మధురమైనదని, ప్రపంచంలో ఏ ప్రాంతం వాడైనా మొదట తన మాతృభాషను ఆదరించాలని, మాతృభాషను గౌరవించాలని, దీనికి సంబంధించి నటువంటి అనేకమైన తెలుగు పద్యాలను చక్కగా వినిపించాడు.అంతర్జాతీయమాతృభాష ప్రాముఖ్య తను వివరించాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు సుహాసిని, ప్రమీల, లక్ష్మీదేవి, లలిత కళ, చందన, హరిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి

**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** రైతులందరూ తప్పనిసరిగా రైతు గుర్తింపు కార్డులను తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. శుక్రవారం స్థానిక అనంతయ్య గారి పల్లి మరియు వత్తలూరు రైతు సేవా కేంద్రాలను సందర్శించి మాట్లాడుతూ రైతన్నలందరూ రైతు విశిష్ట గుర్తింపు కార్డును పొందాలని సూచించారు. రైతు విశిష్ట కార్డు పొందేలా సిబ్బంది పని చేయాలని తెలిపారు. తద్వారా రైతులకు విత్తనాలు ఎరువులు పీఎం ఎం కిసాన్ వంటి పథకాలకు లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. ఈనెల 24 లోపల మండలంలోని రైతన్నలందరూ ఈ గుర్తింపు కార్డుకు పొందాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో కోడూరు సహాయ వ్యవసాయ సంచాలకులు, పుల్లంపేట మండల వ్యవసాయ అధికారి, రైతు భరోసా సిబ్బంది, పకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# గుడికి, బడికి దూరంగా బ్రాందీ షాపులను ఉంచండి

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు పట్టణం అజంతా మిట్ట ,నాలుగు రోడ్ల కూడలిలో (గాంధీ సర్కిల్) ఉన్న బ్రాందీ షాపులను విద్యాసంస్థలు మరియు ప్రార్ధనా స్థలాలకు దూరంగా మార్చాలి అని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ ఆధ్వర్యంలో పీలేరు మండల తహ సిల్దార్ భీమేశ్వరరావుకి వినతిపత్రం సమర్పిం చారు.ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ పీలేరు పట్టణంలోని అజంతా మిట్ట మరియు నాలుగు రోడ్ల కూడలిలో (గాంధీ సర్కిల్) ఉన్న బ్రాందీ షాపులు సమీపంలోని పాఠశాలలు, గుడులు, మసీదులు, మరియు చర్చిలకు అత్యంత



సమీపంలో ఉన్నాయి. దీని వల్ల విద్యార్థులు, భక్తులు, మరియు స్థానిక ప్రజానికానికి తీవ్ర అసౌకర్యం కలుగుతోంది అని అన్నారు.పవిత్ర ప్రార్థనా స్థలాలు, విద్యాసంస్థలు, ఇవన్నీ మానవ విలువలను, సంస్కృతి, భవిష్యత్ తరాల అభివృద్ధిని పెంపొందించే చోట్లుగా ఉండాలి అని అన్నారు. అయితే, మద్యం షాపులు ఇలాంటి ప్రాంతాలకు సమీపంలోఉండటం సమాజ శ్రేయస్సుకు విఘాతం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.అందువల్ల, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, సమాజ హితాన్ని కాపాడే విధంగా, ఈ బ్రాందీ షాపులను ఇతర ప్రాంతాలకు మార్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలనివిన్నవించుకున్నట్టు తెలిపారు.ఈ విష యాన్నిఅత్యంతప్రాముఖ్యతనిచ్చి వెంటనే స్పందించి, సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులుచీకటిపల్లి.సాయిసంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి యూసఫ్, ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# హామీల అమలులో చేతులెత్తేసిన కూటమి ప్రభుత్వం

– వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మండిపాటు

**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమని, మళ్ళీ వచ్చేది జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వమేనని,ఈ చీకటి రోజులు పోయి మంచి రోజులు వస్తాయని,అంతా ధైర్యంగా ఉండాలని మదనపల్లె నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.శుక్రవారం నిమ్మనపల్లె మండలం,రాచవేటివారిపల్లి (గారబురుజు)లో స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ముస్లిం మైనారిటీల ఆహ్వానం మేరకు మహమ్మదీయ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్థానిక ప్రజలతో సమావేశమ య్యారు.ఈ సందర్భంగా కూటమి పాలనపై స్థానిక ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు,రైతాంగానికి సంబంధించి ఎరువులు, గిట్టుబాటు ధర లేకపోవడం తదితర అంశాలను ప్రజలు తమ అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజలను ఉద్దేశించి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మళ్ళీ వచ్చేది ప్రజలకు సేవచేసే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే,ఈ చీకటి రోజులు తొలగిపోతాయి,మంచి రోజులు వస్తాయని భరోసానిచ్చారు.సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమ పథకాల అమలులో జాప్యం చేస్తోందని ఆరోపించారు.ఏడు నెలలు గడచిన



ఇప్పటికీ అందరికీ ఉచిత గ్యాస్ నగదు బ్యాంకు అకౌంట్లో పడకపోవడం,ఉచిత బస్సు ఉసే లేదని,అమ్మఒడి లేదని ఆరోపించారు.చెప్పిన టైంకు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిదేనన్నారు.

# రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం



**రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయం ద్వారా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం జిల్లాలోని అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి అన్నమయ్య జిల్లా సంచాలకులు చంద్రనాయక్ తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి రైల్వే కోడూరు మండలంలోని రాఘవరాజపురం ఓబనపల్లి గ్రామాలలో నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెబ్ ల్యాండ్ పొలం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలలో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యాన శాఖ సహాయకులను ఆధార్ కార్డు, ఆధార్ అనుసంధానమైన మొబైల్ నెంబరు, పట్టాదారు పాస్ పుస్తకంతో సంప్రదించి రైతు విశిష్ట సంఖ్యను పొందవచ్చని ఆయన తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందించే పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రాయతిపై వ్యవసాయ యంత్ర పరికరాలు పంట రుణాలపై వడ్డీ రాయితీ సూక్ష్మ సేద్యం పై రాయితీ, రాయితీపై విత్తనాలు, సూక్ష్మ పోషకాలు, పంటల బీమా పొందడానికి తప్పనిసరిగా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కె కవిత, సహాయ వ్యవసాయ సంచాలకులు సుధాకర్, గ్రామ ఉద్యాన సహాయకులు లక్ష్మీనారాయణ, హరిబాబు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కా సాయి వికాస్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకడూరు స్థానిక ముక్క వారి పల్లెలో శుక్రవారంనాడు తెలుగుదేశం పార్టీ రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ముక్కావారి పల్లిలోని స్వగృహంలో మర్యాద ́పూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన సయ్యద్ మెహతాజ్ బేగంతెలుగుదేశంరాష్ట్రమైనారిటీసెల్‌కార్యదర్శిఉమ్మడికూటమి నాయకులు ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

# రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ

**రాయచోటిరూరల్ మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం దివ్యాంగుల సంక్షేమశాఖరాష్ట్రఅధ్యక్షులు వంగిమళ్ళ రంగారెడ్డి,కళాతమ్మల కుమారుడు నాగమల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు ఏరియా ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందుతున్న దివ్యాంగులు,చిన్న బిడ్డ తల్లులు,ఇతర రోగులకు ఆసుపత్రి వైద్యులు మహేశ్వరాజు,కిరణ్ కుమార్,లక్ష్మీ ప్రసన్నల చేతుల మీదుగారోగులకుపండ్లుబ్రెడ్లుఅందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పుట్టినరోజులు,పెళ్లి రోజులు సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్నరోగులకుపౌష్టికాహారం కింద పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. వంగిమళ్ళ నాగమల్ రెడ్డి భవిష్యత్తులో ఇటువంటి పుట్టినరోజులుమరెన్నోచేసుకునిఆనందంగాఉండాలనివారు ఆకాంక్షించారు.కార్యక్రమంలోరామచంద్రారెడ్డి,మండెంసుధీర్‌కుమార్ పాల్గొన్నారు.



# గురువు బిడ్డకు...లేరు సాటి




– జాతీయ స్థాయికి పరిచయం చేయిస్తున్న నందలూరు విద్యార్థినుల ప్రతిభ – పేద విద్యార్థులకు సాయం చేయుటలో మేటి

**నందలూరు మేజర్‌న్యూస్ :** వర ప్రసాద్ ఇంతకు ముందు నందలూరు మండలంలో టీచర్ పుల్లయ్య కుమారుడుగా మాత్రమే తెలుసు. కానీ ఇప్పుడు వరప్రసాద్ జాతీయ స్థాయిలో తనకంటూ ఒక గుర్తింపు పొందాడు. వివరాల్లోకి వెళితే నందలూరు మండలం నాగిరెడ్డిపల్లెకు చెందిన వరప్రసాద్ ఒక సామాన్యమైన ఉపాధ్యాయుని కుటుంబంలో జన్మించారు. అతను తన చిన్న నాటి నుండి 9 వ తరగతి వరకు నాగిరెడ్డిపల్లె నందు ఉన్న విశ్వ భారతి విద్యా నికేతన్ లో చదివాడు. తరువాత 9 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు రాయలసీమ విద్యా సంస్థల్లో చదివి ఎంసెట్ నందు మంచి ర్యాంక్ సాధించి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ నందుబి.టెక్ పూర్తి చేశాడు. తను బి టెక్ 4వ సంవత్సరం పూర్తి అయ్యేలోపు సిటిఎస్ నందు జాబ్ పొంది ముంబై మరియు చెన్నై లలో మంచి ప్యాకేజీతో ఉద్యోగాన్ని కొనసాగించేవాడు. ప్రస్తుతము బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఇంజినీర్‌గా పనిచేయుచున్నాడు. ఇతనికి చదువంటే పిచ్చి అందులో ప్రతి ఒక్క పేద విద్యార్థికి చదువును అందించటం తన ధ్యేయంగా ముందుకు పోతున్నాడు. ఇందులో భాగంగానే 2022-23 నందు నేషనల్ సైన్స్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ సీజన్ 6లో దేశం నలుమూలల నుండి 2500 మంది పాల్గొనగా వర ప్రసాద్ మెంటరింగ్ చేసినఆంధ్రప్రదేశ్‌నుండి గవర్నమెంట్ హైస్కూల్ మందసా, శ్రీకాకుళం జిల్లా బిజీఎం ఇంటర్నేషనల్ స్కూల్ బెంగళూరు పాఠశాలల విద్యార్థులు మొదటి రెండవ స్థానాలలో నిలిచేలా చేసారు.వాటికి సంతృప్తి చెందకుండా తనజన్మభూమిఅయినటువంటినందలూరు మండల విద్యార్థుల ప్రతిభని దేశానికి పరిచయం చేయాలని 2023-24లో సీజన్ 7 నందు దేశ నలుమూలల నుండి 2000 మంది పాల్గొనగా గొబ్బిళ్ళ అక్షర స్కూల్, నందలూరు విద్యార్థినులు మొదటి స్థానంలో నిలిచేలాగా చేసారు. అలాగే తను పట్టు విడవకుండా గురువారం బెంగళూరు నందు జరిగినటువంటి నేషనల్ సైన్స్ ఇన్నోవేషన్ ఛాలెంజ్‌సీజన్ 8 నందు 3000 మంది దేశ నలుమూలల నుండి పాల్గొనగా మళ్ళీ గొబ్బిళ్ల అక్షర స్కూల్ నందలూరు విద్యార్థినులు మొదటి స్థానంలో నిలిచేలా వర ప్రసాద్ చేశారు. ఇలా ప్రైవేటు పాఠశాల విద్యార్థినులకు కాకుండా ఉత్తరాఖండ్‌రాష్ట్రప్రభుత్వపాఠశాల విద్యార్థినులకు మెంటర్ అయ్యి వాళ్ళను కూడా మొదటి స్థానంలో నిలిపారు. వర ప్రసాద్ సేవా గుణంలో కూడా తన శైలిని చాటుకున్నారు. ప్రతి సంవత్సరం నందలూరు లోని ప్రభుత్వ పాఠశాల నుండి 10 వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందచేసేవాడు.




## ఘనంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సుగవాసి సోదరులు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అన్నమయ్యజిల్లాకేంద్రమైన రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డులోని లక్ష్మీపురంలో మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రధమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన హోమ పూజల్లో రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం దంపతులు పాల్గొని హోమాలునిర్వహించి,స్వామిఅమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. అలాగే టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుశ్రీలక్ష్మీనరసింహస్వామిఆలయ ప్రధమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడికి హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగాఆలయఅర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య సుగవాసి ప్రసాద్ బాబును ఘనంగా సత్కరించిస్వామివారితీర్థప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రజలతో పాటు లక్ష్మీపురం ప్రజలు,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## దొంగతనాలకు చెక్ పెట్టే తాళం




– సెక్యూరిటీ లాక్‌ను ఆవిష్కరించిన అర్బన్ సీఐ – పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఇంటి దొంగతనాలకు చెక్ పెట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన తాళాలను అర్బన్ సిఐ చంద్ర శేఖర్ ఆవిష్కరించారు. శుక్రవారం నాడు అర్బన్ పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇంటికి తాళాలు వేసి వెళ్లితే దొంగతనాలు జరుగుతు న్నాయని, ఈ దొంగతనాలకు చెక్ పెట్టేందుకు పోలీసు సౌండ్ వచ్చే తాళాన్ని రాయచోటి పట్టణ ప్రజలు ఉప యోగించుకోవాలని సూచించారు. దొంగలు తలుపులు తెరిచేందుకు ప్రయత్నిస్తే అలారమ్ మోగు తుందన్నారు. ఇంటి యాజమానులు వీలు ఉంటే మెయిన్ డోర్‌తో పాటు ఇంటిలోని అల్మారీలకు కూడా వేసుకోవాలన్నారు. ఈ తాళం విలువ రూ.400 మాత్రమే అన్నారు. ఈ తాళాలు తిర్పతి పట్టణంలోని లీలా మహల్ సర్కిల్ లోని సైబర్ సెక్యూరిటీ ట్రేడింగ్ కార్యాలయంలో అందు బాటులో ఉన్నాయన్నారు. ఈ తాళాలను మోటారు బైకులకు కూడా వేసుకోవచ్చు అన్నారు. ఎవ్వరైనా బైకును దొంగలించి తీసుకెళ్లేందుకు ప్రయత్నించే సైరన్ మోగుతుందన్నారు. ఇలా మోగడం వల్ల దొంగ పారిపోతారన్నారు. అనంతరం ఎస్ఐ నరసింహారెడ్డి సెక్యూరిటీ తాళం పనిచేసే విధానాన్ని వివరించారు. ఈ తాళం రెండు విధాలుగా ఉపయోగించు కోవచ్చు అన్నారు. నార్మల్ తాళం లాగా అలారమ్ తాళం లాగా ఉపయోగించవచ్చు అన్నారు. ఈ తాళం బ్యాటరీతో పనిచేస్తుంద న్నారు. రాయచోటి పట్టణ ప్రజలు ఊర్లకు వెళ్లేటప్పుడు ఈ తాళాన్ని ఇంటి తలుపులకు వేస్తే దొంగతనాలను అరికట్ట వచ్చు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఐ అబ్దుల్ జహీర్ పాల్గొన్నారు.

## అక్రమంగా గ్రావెల్ తరలించిన నాయకులుపై చర్యలు తీసుకోవాలి

పోతు గుంట రమేష్ నాయుడు

**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్ :** రాజంపేట మండలంలో మందపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ప్రధానమంత్రి జవహర్ నవోదయ పాఠశాల కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంవత్సరాల ముందు ఉమ్మడి కడప జిల్లాకు పాఠశాల కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు శుక్రవారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి నుంచి ఈనాటి వరకు ఈ పాఠశాలలో అటు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలో చదువుకుంటున్నారు. ఒక మంచి చక్కని ఆహ్లాద వాతావరణంలో ఈ పాఠశాల ఏర్పాటు చేయడం జరిగింది. అటువంటి ఈ పాఠశాల ప్రధాన గేటు నుంచి కూత వేట దూరంలో నుండి వందల మీటర్ల ప్రహరీ గోడ అనుకొని దాదాపు 100 అడుగుల లోతు కొన్నిచోట్ల, కొన్నిచోట్ల 20,30 అడుగుల లోతు వరకు గ్రావెల్ మొత్తం బావులతో దర్శనమిస్తున్నాయి. మరి ఇది ఒక రాత్రికి రాత్రి జరిగిన సంఘటన కాదు ఆ కళాశాల ప్రిన్సిపల్ కి తెలియకుండా జరిగిందా లేదా స్థానిక ప్రజా ప్రతినిధులు గాని స్థానిక పంచాయతీ అధికారులు గానీ కళ్ళు మూసుకుని నిద్రపోయారా, మరి ఇన్ని వేల క్యూబిక్ మీటర్ల గ్రావెల్ ఎక్కడికి తరలించారు దీని వెనక ఎవరు ఉన్నారనీ ఆయన ప్రశ్నించారు. రేపు ఒక వారం రోజులు జడ వానలు వస్తే ఆ కాంపౌండ్ అనుకున్న మట్టి కిందికి జారిపోతే కాంపౌండ్ మొత్తం పడిపోయే పరిస్థితి ఏర్పడిందనీ ,మరి అక్కడ చదువుకుంటున్న అమ్మాయిలు, విద్యార్థులు అక్కడ పనిచేస్తున్న స్టాఫ్ వారందరి భద్రతకు ముప్పు జరిగి



నట్టేకదాఅని,అన్నమయ్య జిల్లా కలెక్టర్ ని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. మీరు వచ్చి ఆ ప్రాంతాన్ని సందర్శించి ఎవరు దీనికి బాధ్యులు వారిపైన మీరు కఠిన చర్యలు తీసుకోవాలని, వారిచేతనే తిరిగి వచ్చేటట్టు చూడాలని కాంపౌండ్ పటిష్టత ఉండేటట్టు చూడాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శిజీకేనాగరాజుబీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయ శాశ్వత భవనాలకు స్థల పరిశీలన



**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** రాజంపేట కేంద్ర విద్యాలయ శాశ్వత భవనాల నిర్మాణం కోసం రాజంపేట మండలంలోని పలు ఖాళీ ప్రదేశాలను తాసిల్దార్ పీరు మున్నితో కలిసి అన్నమయ్య జిల్లా బిజెపి పార్లమెంటు అధ్యక్షులు సాయి లోకేష్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ రాజంపేటకు 2016లో కేంద్రీయ విద్యాలయం మంజూరు అయిందని ప్రస్తుతం క్లాసులు కూడా జరుగుతున్నాయన్నారు. అయితే కేంద్ర విద్యాలయానికి శాశ్వత భవనాలు లేక అద్దె భవనంలో విద్యాలయం నడుస్తుందని దీంతో విద్యార్థులు అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో తాను శాశ్వత భవనాల నిర్మాణం కోసం 20 కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అయితే సరైన స్థలం లేకపోవడంతో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లడం జరిగిందని, కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ తో కలిసి కేంద్రీయ విద్యాలయానికి శాశ్వత భవనం నిర్మాణం కొరకు స్థలాలు పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శ స్కూల్ వెనుక పక్క వడ్డేపల్లి నందు బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్నటువంటి కె. సోని అనే మహిళ ను మానవత సంస్థ గుర్తించి వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ, అధ్యక్షులు ముద్దలూరు చంద్రమోహన్ రాజు, కోశాధికారి పొన్నూరు నిరంజన్ బాబు, డైరెక్టర్లు ఏ శ్రీనివాసులు, కే బాలకృష్ణం రాజు, ఎస్ మస్తాన్ సాహెబ్ సభ్యులు పి రామకృష్ణ. జి మనోహర్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రైల్వే కోడూరు.



# దాల్మియా ఫ్యాక్టరీ వల్ల రైతన్నలకు తీవ్ర నష్టం జరుగుతుంది

### ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి



జమ్మలమడుగు( మైలవరం)మేజర్ న్యూస్:వ్మైలవరం మండల పరిధిలోని చిన్నకొమెర్ల వద్ద దాల్మీయ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని,రైతన్నల పిలుపు మేరకు శుక్రవారం రైతులు ప్రజలతో కలిసి నవాబుపేట, దుగ్గనపల్లి గ్రామాలలో పర్యటించి వారి యొక్క సమస్యలను కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. వంక,వాగుల వరద ప్రవాహానికి అడ్డముగా అక్రమ నిర్మాణం చేపట్టిన దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీ వలన గత 10సంవత్సరాల నుండి వర్షాకాలంలో పంటలు కొతకు గురై, మైనింగ్ లో చేస్తున్న హై బ్లాస్టింగ్ వలన ఇళ్ల గోడలు క్రాక్స్ రావడం మరియు ఫ్యాక్టరీ నుండి వె లువడుతున్న కాలుష్యంతో పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నామని దుగ్గనపల్లి,నవాబుపేట, చిన్నకొమెర్ల గ్రామాల ప్రజలకు, రైతన్నల మద్దతుగా పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి రైతులు, ప్రజలతో కలసి నవాబుపేట, దుగ్గనపల్లి గ్రామలలో పర్యటించి వారి యొక్క సమస్యలను,కష్ట నష్టాలను మీడియా ద్వారా ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు వివరించి జిల్లా కలెక్టర్ సమక్షంలో రైతులకు ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఫ్యాక్టరీ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులను దాల్మియా యాజమాన్యం ఏమాత్రం పట్టించుకోవడంలేదని వాస్తవ పరిస్థితులు గమనించి మానవత దృక్పథంతో రైతులను ప్రజలను, బాధితులకు త్వరగా న్యాయం చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మైలవరం మండల అధ్యక్షులు ధన్నవాడ మహేశ్వర రెడ్డి, అధికార ప్రతినిధి కొమెర్ల మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివ గురువిరెడ్డి రెడ్డి, చిన్న కొమెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, నవాబుపేట వయసు ఎంపీపీ వైయస్ భాస్కర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి రఘునాథరెడ్డి తలమంచిపట్నం సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, వద్దిరాల ఆంజనేయులు యాదవ్, దుగ్గనపల్లి సువార్తయ్య, విజయుడు, తొర్రివేముల ఎంపిటిసి రామ సుబ్బారెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి,నాయకులు అభిమానులు రైతులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు




ఖాజీపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని చెమ్ముళ్లపల్లి బి.సి కాలనీ గ్రామంలో డాక్టర్ అయేషా సుల్తానా ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ దోమలు ద్వారా వెక్టర్ సీసనల్ వ్యాధులు రాకుండ ఉండాలంటే ప్రతి శుక్రవారం ఇంట్లో ఉన్న తొట్టిలు, బాణలు, కూలర్స్, టైర్స్, శుభ్రము చేసుకుంటూ ఉండాలని దోమ తెరలు, వాడాలని సాయంత్రం పూట వేపాకుతో పొగ వేసుకోవాలని నీళ్లు నిలువ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేసుకోవాలని సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమం లో జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి సబ్ యూనిట్ ఆఫీసర్ నరసింహ రెడ్డి అలాగే ఖాజీపేట వైద్య సిబంది ఆరోగ్య విస్తరణ అధికారి బి.నాగభూషణం సూపర్ విసర్స్ శోభన్ బాబు. కృష్ణ ప్రియ ఆశ నోడల్ ఆఫీసర్ అరుణ, ఎ.ఎన్.ఎమ్ సుజాత. సి.హెచ్.ఓ ఉమా ఆశా కార్యకర్తలు ఎం.రాజేశ్వరి బి.రోజమ్మ ను మూడు టీమ్స్ ఏర్పాటు చేసి ఫీవర్ సర్వే మరియు లార్వా సర్వే చేయించారు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు గురుంచి మలేరియా, డెంగు, చికెంగుణ్యా, ఫైలేరియా గురించి అవగాహనా కల్పించారు. అనంతరం మండల ప్రాధమిక పాఠశాలను సందర్శించి రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం గురించి వివరించడం జరిగింది చిన్న పిల్లలలో వచ్చే అంగవైకల్యం, హేమోగ్లోబిన్ పరీక్షలు, ఎత్తు, బరువు బ్లడ్ ప్రెషర్, కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.

# జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 8 ఆడిషన్స్ ఫిబ్రవరి 23న, మన కడపలో

కడప మేజర్ న్యూస్: ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుండే ఛానల్ జీ తెలుగు. మట్టిలోని మాణిక్యాలను వెలికితీసి బుల్లితెరపై మెరిసే అవకాశం కల్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న సక్సెస్ఫుల్ షో డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 8 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 7 సీజన్‌లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ప్రతిభగల పిల్లలని ఆడిషన్స్కి ఆహ్వానిస్తోంది. – డ్రామా జూనియర్స్ సీజన్ 8 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకు అద్భుత అవకాశం అందిస్తోంది. 4 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం అందిస్తోంది జీ తెలుగు. మీ పిల్లలకు నటనపై ఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు బాటలు వేయండి. విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్తో పాటు చక్కగా పాటలు పాడి అలరించే పిల్లలకోసం ఆన్గ్రౌండ్ ఆడిషన్స్ నిర్వహించనుంది. నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ లో ప్రవేశం ఉన్న పిల్లలకూ అద్భుత అవకాశం అందిస్తోంది. ఈ ఆడిషన్స్ ఆదివారం (ఫిబ్రవరి 23న) రోజు, హరిత హెూటల్, ఎస్పీ బంగ్లా ఎదురుగా, కోటిరెడ్డి సర్కిల్ దగ్గర, కడప నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించబడతాయి. ఏవైనా సందేహాలు ఉంటే 9032581717 నెంబర్కి కాల్ చేయవచ్చు.

# ఫ్రై డే డ్రై డే కార్యక్రమ పరిశీలించిన

### జిల్లా మలేరియా అధికారి మనోరమ



జమ్మలమడుగు (మైలవరం) మేజర్‌న్యూస్:మైలవరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును మరియు మండల పరిధిలోని బోగాల కట్ట గ్రామములో నిర్వహించు ఫ్రై డే డ్రై డే (దోమ లార్వా నియంత్రణ ) కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించుటకు మరియు ఈ కార్యక్రములో భాగంగా ఈ ప్రాంతలలో జ్వర తీవ్రత గ్రామాలను గుర్తించి చేపట్టవలసిన కార్య క్రమాలను వైద్య సిబ్బందికి తెలియచేయడమైంది,అలాగే వద్దిరాల గ్రామములో వద్దిరాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రము వైద్యాధికారి తన సిబ్బంది కలసి వైద్య మరియు అవగాహన కార్యక్రమాలను చేపట్టడమైనది. నేడు గ్రామము లో ఇంటింటికి వెళ్లి జ్వర వివరాలను నమోదు చేసి ఉచితంగా వైద్య సహాయము చేయడమైనది,మరియు పరిసర పారిశుధ్యము నీటి నిల్వలలపై అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమము లో జమ్మలమడుగు మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎన్. నారాయణ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మైలవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విజిట్ చేసిన డిఎంఓ

### జిల్లా అధికారి మనోరమ



జమ్మలమడుగు (మైలవరం)మేజర్ న్యూస్:మైలవరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను శుక్రవారం కడప జిల్లా అధికారిని మనోరమ సందర్శించి ప్రయోగశాల రికార్డులను, రిపోర్టులను పరిశీలించడమైనది. మరియు వైద్య సిబ్బందికి తగిన సూచనలను సలహాలను ఇవ్వడం అయినది.

# పోలీసుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

### జిల్లా ఎస్పీ ఈ జి అశోక్ కుమార్



కడప క్రైం, మేజర్ న్యూస్ : పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు 'గ్రీవియ న్స్ డే' నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు , ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది బదిలీలు, వ్యక్తి గత , స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించు కున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతా మని సిబ్బందికి భరోసా కల్పించా రు. సిబ్బందికి ఫిర్యాదుల సమస్య లను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

# ధ్యానంతో శారీరక, మానసిక ప్రశాంతత

### ధ్యానంపై విద్యార్థులకు అవగాహన




వేంపల్లె, మేజర్‌న్యూస్: ధ్యానంతో శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందని, దీంతో ఆరోగ్యవంతమైన జీవితం ఏర్పడుతుందని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆ పాఠశాల ఆవరణంలో విధ్యార్థులకు ధ్యానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, లలితా పాల్గొని ధ్యానం ప్రయోజనాలు, మానసిక శాంతి, ఒత్తిడి నియంత్రణ అంశాలను విధ్యార్థులకు వివరించారు. అలాగే కరస్పాండెంట్ మాట్లాడుతూ ధ్యానం చేయడం ద్వారా తమ జీవితాల్లో కొత్త ఆశలు, ప్రేరణలు, స్ఫూర్తిని అందిస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో ధ్యానం పట్ల అవగాహన పెరిగి, మానసిక, శారీరక, సామాజిక ఆరోగ్యం మెరుగు పరిచేందుకు మార్గాన్ని నిరుపణ చేస్తాయని తెలిపారు.

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖాగుప్త

### ఆర్యవైశ్య సంఘ సభ్యులు సంబరాలు



వ ల ్లా ం ,
మేజర్‌న్యూస్ : ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖ గుప్త ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి (అమ్మవారి శాలలో) అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వల్లూరు మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్యవైశ్య మహిళ రేఖా గుప్తా ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఎంతో ఆనందకరమని తెలిపారు. భారతదేశంలో ప్రధానమైన రాష్ట్రం ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా బాధ్యతలు స్వీకరించడంపై వల్లూరు మండల ఆర్యవైశ్య సంఘం తరపున ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు, సంఘ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గోల్కొండ సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షుడు క్రిష్టప్ప, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు (అంజి ), సభ్యులు అంబటి సుబ్రహ్మణ్యం, మేడ రమేష్ బాబు, మేడ సందీప్, కాంత నాగభూషణం, తెస్తా వేముల శంకర్, తోటం శెట్టి రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు పరిశీలన

### మండల వ్యసాయాధికారి రమేష్

లింగాల మేజర్‌న్యూస్ : స్థానిక లింగాల రైతు సేవ కేంద్రలో జరు గుతున్న ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి రమేష్. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం. అందులో భాగంగా ఇప్పటి వరకు మండలంలో దాదాపుగా 8000 వేల మంది రైతులకు 3000 వేల మంది రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ చేయడం జరిగిందని అలాగే రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ



సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది. కాబట్టి రైతు సోదరులందరు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలని తెలియచేశారు. రైతులు వారి యొక్క ఆధార్ నెంబర్ ,ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్ , పట్టాదారు పాస్ బుక్ తీసుకొని రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో లింగాల రైతు సేవ కేంద్ర సిబ్బంది రాణి మరియు రైతులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి



కడప సిటీ మేజర్ న్యూస్ : సమాజ అభివృద్ధికి రైతుల సంక్షేమమే ప్రాధాన్యతగా తీసుకుని, వారికి మౌలిక సదుపాయాలు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు వైఎస్ఆర్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయా జ్యోతి పేర్కొన్నారు. కడప పార్లమెంట్ పరిధిలోని బద్వేల్, మైదుకూరు, ప్రొద్దుటూరు, పులివెందుల, కడప, కమలాపురం, జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గాలలో వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారం, పశువులకు మేత అందుబాటులోకి తేవడం, అలాగే రైతులకు లబ్ధి చేకూర్చే పలు ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగ ప్రగతికి కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందన్నారు.

# ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభను జయప్రదం చేయండి

### ఏఐకేఎస్ సిపిఐ



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు పట్టణం ఆకుల కాంప్లెక్స్ నందు రైతు సంఘం, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు పాత్రికేయుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, సిపిఐ మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి పసపల శ్రీరాములు, ఏఐటి యుసి మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి ఆకుల వెంకట శివరాం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్. షావలిలు మాట్లాడుతూ ఫిబ్రవరి 22, 23 తేదీలలో కడప నగరంలో జరుగు ప్రాజెక్టుల రాయలసీమ, పశ్చిమ ప్రకాశం, ఉత్తర నెల్లూరు జిల్లాల ప్రాంతీయ మహాసభకు మైదుకూరు ప్రాంతం నుండి రైతులు, రైతాంగ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని, ఈ మహాసభలో కరువు పీడిత రాయలసీమ, పక్షిమ ప్రకాశం, ఉత్తర నెల్లూరు జిల్లాల సాగు, త్రాగునీటి అవసరాలు, ప్రాజెక్టుల పూర్తికి నిధులు, ప్రాజెక్టులకు నికర జలాల ఆవశ్యకత, అంతః రాష్ట్ర నీటి వివాదాలు, పాలక ప్రభుత్వాల వైఖరి, పరిష్కార మార్గాలు తదితర ముఖ్య అంశాలపై చర్చించి, భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ ఈ మహాసభలో తీసుకోవడం జరుగుతుందని, ఫిబ్రవరి 22 శనివారం ఉదయం 10 గంటలకు కడప నగరం నందుగల హరిత ఫంక్షన్ హాల్ లో ప్రాంతీయ ప్రాజెక్టుల మహాసభ ప్రారంభమవుతుందని ఈ మహా సభకు పెద్ద సంఖ్యలో రైతులు, రైతాంగ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభను జయప్రదం చేయాలని వారు మాట్లాడారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుముగారి పెద్ద పుల్లయ్య, జిల్లా సమితి సభ్యులు కె.రామాంజనేయులు, ఏఐటీయూసీ మైదుకూరు నియోజకవర్గ నాయకులు బి. పీరయ్య, కౌలు రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గోశెట్టి రామ్మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. సుబ్బారెడ్డి, సిపిఐ నాయకులు డి. సుబ్బరాయుడు, రైతు సంఘం నాయకులు, రైతులు జె. చంద్ర ఓబులరెడ్డి, కొమ్మినేని లక్ష్మయ్య, కొట్టే రామ్మోహన్, బి. పి. శ్రీధర్, కంచం నారాయణ, గంగయ్య యాదవ్, శీలం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు విడుదల

కడప, ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ హాల్ టికెట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాట్సాప్ నెంబర్ 9552300009 ద్వారా డౌన్లోడ్ చేసుకునే అవకాశం కల్పించింది. విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. డౌన్లోడ్ చేసుకునే విధానం మొదట వాట్సాప్ నెంబర్ 9552300009 కు హాయి పెట్టండి. వెంటనే ప్రభుత్వ సర్వీసులు డిస్ ప్లే అవుతుంది. అందులో విద్యాశాఖ ను ఎంపిక చేసుకోని,అందులో విద్యార్థి ఆధార్ లేదా రోల్ నెంబరును టైప్ చేయాలన్నారు. తరువాత విద్యార్థి పుటిన తేదీ, నెల, సంవత్సరం టైప్ చేయాలి. కాసేపట్లో విద్యార్థి హాల్ టికెట్ అదే వాట్సాప్ కు పిడిఎఫ్ ఫార్మెట్ లో డౌన్ లోడ్ అవుతుంది.

# పి4 సర్వేకి మున్సిపాలిటీలోని ప్రజలు సహకరించాలి

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి.



బద్వేల్, మేజర్‌న్యూస్ . బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పి4 సర్వే కి మున్సిపాలిటీలోని ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు బద్వేల్ పురపాలక సంఘం నందు పి4సర్వే జరుగుచున్నది.అందులో భాగంగా మునిసిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి ఈరోజు విద్యానగర్ మరియు గాంధీ నగర్ సచివాలయం పరిధిలో పలు ఏరియాలలో జరుగు పి4 సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రభుత్వ ప్రాజెక్టుల ద్వారా అవసరమైన మేరకు కుటుంబాలకు ప్రైవేట్ రంగ సహాయాన్ని అందించడమే లక్ష్యంగా జరుగుచున్నది. ఈ సర్వే పై ఎలాంటి అపోహలు పడవద్దని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకే జరుగుతుందని రాబోయే కాలంలో ఈ సర్వే ద్వారా మీకు అన్ని సహాయ సహకారాలు అందుతాయని ఆయన తెలిపారు.ఈ సర్వే డేటా స్కీమ్ ల అమలుపై ఎటువంటి ప్రభావం చూపదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : కడప ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్) జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం నేడు శనివారం సాయంత్రం 5 గంటలకు కడుప లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని డీఈవో ఒక ప్రకట నలో తెలిపారు . కావున ప్రతి ఉపా ధ్యాయ సంఘం నుంచి జిల్లా అధ్య క్షుడు, కార్యదర్శి హాజరుకా వాలని కోరారు

# ఒత్తిడిని అధిగమిస్తే విజేతలుగా నిలుస్తారు

కలసపాడు మేజర్ న్యూస్ :కలసపాడులో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి చక్కగా చదివితే పరీక్షలలో విజేతలుగా నిలుస్తారని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసిం వల్లి పిలుపునిచ్చారు. శుక్రవారం కలసపాడులోని ఎస్. కె విద్యా సంస్థలోని పీ.ఎస్.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు సి.ఏ.ఓ హెచ్.ఎం ఖాద్రి ఆధ్వర్యంలో ఇంటర్ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. చక్కని చేతిరాతతో కొట్టివేతలు లేకుండా పరీక్షలు రాస్తే మంచి మార్కులు సాధించ వచ్చన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున ఏకాగ్రతతో సాధన చేయాలన్నారు. డా.ఏపీజే అబ్దుల్ కలాం, డా.బి.ఆర్ అంబేద్కర్, జవహర్ లాల్ నెహ్రూ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని చదువులో రాణించాలన్నారు. పేదవాడి బ్రహ్మాస్త్రం చదివేనన్నారు. విద్యార్థులు చదువుతోపాటు వినయ విధేయతలను అలవర్చుకోవాలన్నారు. పరీక్షలు ముగిసే వరకు సెల్ ఫోన్,ఫేస్ బుక్, వాట్సప్ వంటి సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలన్నారు.విద్యార్థులు బృంద చర్చల్లో పాల్గొని పాఠ్యాంశాలను చర్చించుకుంటే విషయాలు చాలా కాలం పాటు గుర్తుంటాయన్నారు. నిరంతర పుస్తక



పఠనం వలన విద్యార్థులలో సంభాషణ చాతుర్యం,జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు.విద్యార్థులు జంక్ ఫుడ్ ను వదిలిపెట్టి ఆకుకూరలు, కూర గాయలు,పండ్లు అధికంగా తీసుకోవడం వలన పరీక్షల సమయంలో ఆరోగ్యంగా ఉండవచ్చున్నారు. కళాశాల సీ.ఏ.ఓ హెచ్.ఎం ఖాద్రి మాట్లాడుతూ తమ కళాశాల ఇంటర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలలో చక్కని అవగాహన కల్పించిన దాదాపీర్, ఖాసిం వల్లిలకు ధన్యవాదాలు తెలిపారు. వారు సూచించిన సలహాలను పాటించి పరీక్షల లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కళాశాల సిబ్బంది వెంకటరెడ్డి,శ్రీనివాసులు,వెంకటేశ్వర్లు, రవి ప్రతాప్ రెడ్డి,జయరామి రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్.ఓ.పి.నెం. 48/2025/ఎ1 తేది: 21-02-2025

**టెండర్ కమ్ బహిరంగ వేలము ప్రకటన**

వై.ఎస్.ఆర్.జిల్లా గెజిట్ నెం: 10/2025 నందు ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారము 2025-26 సంవత్సరమునకు గాను అనగా తేది : 01-04-2025 నుండి తేది: 31-03-2026 వరకు ఈ పురపాలక సంఘమునకు సంబంధించిన ఈ దిగువ తెలిపిన ప్రదేశముల లో మార్కెట్ ఫీజులు వసూలు చేసుకొనుటకు గుత్త హక్కు కొరకు తేది 27.02.2025 గురువారము ఉదయం 10.30 గంటలకు కమీషనర్ వారిచే లేక వారి అనుమతి పొందిన వారిచే గాని నగర పంచాయతి కార్యాలయము నందు బహిరంగ వేలము వేయబడును. వేలములో పాల్గోను వారు ధరవాత్తు మొత్తము కమీషనర్, యర్రగుంట్ల నగర పంచాయతి పేరు మీద డీడిని తేది : 26.02.2025 సాయంకాలం 5.00 గంటలకు లోపల సమర్పించవలెను. మరియు దిగువ తెల్పిన విలుకు సాల్వెన్సీ సర్టిఫికెట్ సమర్పించిన వారు మాత్రమే వేలములో పాల్గోనవలెను. మరియు వేలంలో పాల్గోనదలచిన వారు ఫీజు ఎంట్రీ రూ. 5,000/- (వాపసు ఇవ్వబడదు) చెల్లించవలెను. గుత్త వివరములకు ఆఫీసు వేళలో ఆఫీసు నందు తెలుసుకొనవచ్చును.

| వ. సం. | గుత్త వివరములు | గుత్త కాలము | వేలము ముందు చెల్లించ వలసిన ధరావత్తు | రిజిస్టరు అగ్రిమెంటు కార్యాలయనికి సమర్పించ వలెను అములో ఉన్న సబ్ రిజిస్ట్రారు మార్కెట్ విలువ ప్రకారము | కమిషనరు మండల / రెవెన్యూ సాలెన్సీ యర్రగుంట్ల ( పత్రము నగర పంచాయతి) (పరిధిలో గల వాటికి సరాలెన్సీ ఫీజు రూ.2000/- | కేంద్ర ప్రభుత్వ సేవాఆ పన్ను ప్రభుత్వము వారు ఉత్తర్వుల మేరకు అప్పటికి అమలులో ఉన్న పర్సంటేజి ప్రకారము |
|---|---|---|---|---|---|---|
| | కూరగాయల మార్కెట్ | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ. 5,00,000/- డి.డి మాత్రమే స్వీకరించబడును. | | రూ. 4,00, 000/- | 18% |

(గమనిక : హెచ్చు పాటదారులుగా నిలిచిన గుత్తేదారు ధరావత్తు పోగా మిగిలిన లీజు మొత్తమును లీజు దక్కించుకున్న నాటి నుండి 07 రోజులలోపు చెల్లించవలెను. అట్లు చెల్లించని యెడల ధరావత్తు మొత్తమును మునిసిపల్ ఖాజానాకు జమ చేసుకొని లీజు రద్దుపరచుటబడును అని తెలియజేయడమైనది.

**మునిసిపల్ కమీషనర్**
**యర్రగుంట్ల నగర పంచాయతి**

## వైసిపి విద్యార్థి విభాగం అధ్యక్షులుగా పోరెడ్డి జస్వంత్ రెడ్డి (నాని)



పులివెందుల, మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షు లను నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. వాటిలో భాగంగా వైసిపి విద్యార్థి విభాగం అధ్యక్షులుగా పోరెడ్డి జస్వంత్ రెడ్డి నాని నియమించినట్లు వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జస్వంత్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ నాపై నమ్మకం ఉంచి విద్యార్థి విభాగం అధ్యక్షులుగా నియమించినందుకు వైసిపి పార్టీ మనుగడకు పార్టీ అభివృద్ధికి తనవంతు శక్తివంచన లేకుండా వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని రానున్న రోజులలో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిని చేసుకునేంతవరకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలియ జేశారు.

## పిచ్చికుక్కల దాడిలో గాయపడిన చిన్నారులకు వైద్య చికిత్సలు చేపట్టిన వైద్యాధికారి డాక్టర్ శైలజ



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని ఎగువ రామాపురం గ్రామంలో పిచ్చికుక్కల దాడి లో గాయాల పాలైన మన్ హా అజీరా,మహ్మద్ అయాన్ లకు వైద్యాధి కారి డాక్టర్ శైలజ డాక్టర్ సాయి తేజ వైద్య చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా శుక్రవారం కలసపాడు పీహెచ్ సీ ప్రభుత్వ వైద్యాదికారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ మండల కేంద్రమైన కలసపాడు మరియు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వెంట, విధులలో పరిసర ప్రాంతాల్లో అదే విధంగా గ్రామాల్లో పిచ్చి కుక్కలను గుర్తించిన యేడల వెంటనే సమచారన్ని అందిస్తే తగిన చర్యలు తీసుకొని వెంటనే పిచ్చి కుక్కల బారి నుండి రక్షణ చర్యలు వెంటనే తీసుకొని ప్రజల కు ఎలాంటి ఇబ్బందులూ నష్టం జరుగకుండా గట్టి భద్రతా చర్యలు తీసుకుంటామని సిబ్బందికి అదేశాలిచ్చామని వైద్యాది కారి డాక్టర్ శైలజ డాక్టర్ సాయితేజలు పేర్కొన్నారు.మండల పరిధిలోని ప్రజలందరూ గమనిస్తూనే అప్ర మత్తంగా ఉండాలని కోరారు. ఎలాంటి ప్రమాదాల నుంచి అయినా కూడా ప్రజ లకు సేవలందించి వైద్య చికిత్సలు అందించడమే లక్ష్యంగా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా అందుబాటు లో ఉంటామని వైద్యాదికారులు పేర్కొన్నారు.

## పులివెందుల వాలంటిరి విభాగం అధ్యక్షుడిగా మిత్రానంద్



చక్రాయపేట, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో భాగంగా చక్రాయపేట మండలంలోని సురభి గ్రామం బాలతిమ్మయ్య గారి పల్లెకు చెందిన అం తల మిత్రానంద్ పులివెందుల నియోజకవర్గం వాలెంటరీ విభాగం అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ బాధ్యతను ఇచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి , ఎంపీ అవినాష్ రెడ్డి , భాస్కర్ రెడ్డి, సతీష్ రెడ్డి, వైయస్ కొండారెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా చంద్రమౌళి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్సిపి పార్టీ బూత్ కమిటీ కార్యదర్శిగా చంద్రమౌళి నియామకం అయినట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై. ఎస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నాకు అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు. వై. ఎస్ జగమోహన్ రెడ్డికి, కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డికి, పెద్దలు నియోజకవర్గ ఇంచార్జి వై.ఎస్. భాస్కర్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జి వై. ఎస్. మనోహర్ రెడ్డికి, తొండూరు మండల ఇంచార్జి వై. ఎస్. మదన్ మోహన్ రెడ్డికి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి శంకర్ రెడ్డికీ సహృదయంతో శిరస్సు వంచి నమస్కారములు తెలియజేసుకుంటున్నాను. మీరు నాపై పెట్టిన బాధ్యతను శిరసా వహిస్తు పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతానని, కృషి చేస్తా నని తెలియజేశారు.

## వైసీపీ రాష్ట్ర రైతు విభాగ జాయింట్ సెక్రటరీగా భాస్కర్ రెడ్డి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ జిల్లాకు చెందిన పలువురు నాయకులకు రాష్ట్ర అనుబంధం కమిటీలలో వివిధ హోదాలను నియమించారు. యర్రగుంట్ల మండలంలోని మాలెపాడు గ్రామానికి చెందిన మేకల వీర భాస్కర్ రెడ్డిని రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీగా నియమిస్తూ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా వీర భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించిన పదవిని సమర్థవంతంగా, బాధ్యతగా,అందర్నీ కలుపుకొని పని చేస్తానని, ఈ పదవిలో నియమించిన మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ఎంతగానో సహకరించిన ఎంపీ అవినాష్ రెడ్డికి, జమ్మల మడుగు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## లివేడుకగా శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ రాచరాయుల స్వాముల రథయాత్ర



చక్రాయపేట, మేజర్‌న్యూస్: చక్రాయపేట మండల కేంద్రం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ రాచరాయుల స్వాముల వారి దేవస్థానంలో ఈనెల 26వ తేది మహాశివరాత్రి పురస్కరించుకుని నిర్వహించే శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా లోక కల్యాణంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాల ని గ్రామ గ్రామానికి శ్రీ లక్ష్మి వెంకటేశ్వర, శివ పార్వతుల రథయాత్ర చేపట్టినట్లు ఆలయ ఛైర్మన్ మోపూరి రామాంజనేయరెడ్డి, ఆలయ భక్త బృందం తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం గాంగారపు వాండ్లపల్లి కొండుగారపల్లి బలిజపల్లి దేవరగుట్టపల్లి కొండప్ప గారి పల్లి గ్రామాల్లో రథయాత్ర కొనసాగిందని తెలిపారు.ప్రతి గ్రామంలో మహిళలు రథయాత్రకు హారతులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు హిందూ ధర్మం భారతదేశంలో జన్మించిన ఒక ఆధ్యాత్మిక సాంప్రదాయమని, హిందూ ధర్మం అతి పురాతన సంస్కృతి అని తెలిపారు. దీనినే సనాతన ధర్మం అని కూడా తరచు వ్యవహరించడం జరుగుతుందని, ధర్మం అనగా ఆచరణీయ కార్యమని హిందూ ధర్మం గురించి గ్రామాల్లోని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్లు చక్రపాణి రెడ్డి, హరినాథ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, టీచర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయండి

**ఈఓపిర్డి సురేష్ బాబు**




చెన్నూరు మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నూరు గ్రామ సచివాలయాల పరిధి లో గల బిల్లు కలెక్టర్లకు ఇం టి పన్నుల వసూళ్లను వేగ వంతం చేసి లక్ష్యాలను పూ ర్తి చేయాలని ఈఓపిఆర్డీ సురేష్ బాబు ఆదేశించారు. శుక్రవారం స్థానిక పంచా యతీ కార్యాలయంలో చెన్నూరు పంచాయతీలోని బిల్లు కలెక్టర్లతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటి పన్నుల వసూళ్లు త్వరగా పూర్తి చేయాలనీ అనుకున్న సమయానికి వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని వారికీ సూచించారు.తదితర అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి శివ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## వైసిపి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా వి.రామ్ లక్ష్మణ్ రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్ : అతి చిన్న వయసులోనే కీలకమైన వైఎస్ఆర్సీపీ పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా వి. రామ్ లక్ష్మణ్ రెడ్డి నియమితు లయ్యారు. ఈ మేరకు ఆయనకు వైసిపి అధి ష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. పులివెందుల మున్సిపాలిటీ 1వ వార్డ్ పెద్దరంగా పురం గ్రామానికి చెందిన వి. రామ్ లక్ష్మణ్ రెడ్డి వైసిపి విద్యార్థి విభాగం లో కీలక నాయకుడిగా వ్యవహరిస్తూ గతంలో వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం పులివెందుల నియోజకవర్గ అధ్యక్షుడిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. గతంలో 2019 ,2024 ఎన్నికల్లో కీలకంగా పనిచేసిన రామ్ లక్ష్మణ్ రెడ్డి సేవ లకు గుర్తింపుగా వైసిపి అధిష్టానం నియోజకవర్గ యువత బాధ్యత కేటాయిం చడం పట్ల వైసిపి శ్రేణుల్లో హర్షం వ్యక్తమవు తుంది ఈయన సేవలు నియోజ కవర్గ వ్యాప్తంగా వినియోగించుకొనేందుకు వైసిపి అధిష్టానం రామ్ లక్ష్మణ్ రెడ్డి నీ యువజన విభాగం అధ్యక్షుడిగా నియమించడం పట్ల రామ్ లక్ష్మణ్ రెడ్డి హ ర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన యువత బాధ్యతలు నిక్కచ్చిగా నిర్వర్తిస్తానని నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి, వైఎస్ భాస్కర్ రెడ్డి కి,వైఎస్ మనోహర్ రెడ్డికి, వైఎస్ మదన్‌మోహన్ రెడ్డికి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ చిన్నప్పకి ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ జెండా ఎగరవేస్తాం అదే విధంగా 2029 జరగ బోయే సార్వత్రిక ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు ఎన్ని పార్టీ లు ఏకమై వచ్చిన జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వుతారన్నారు.

## పీపుల్స్ సర్వేను పరిశీలించిన ఎంపిడిఓ



చెన్నూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలను గుర్తించాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీపుల్ సర్వేను శుక్రవారం ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన చెన్నూరు-1 సచివాలయ పరిధిలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ నిర్వహిస్తున్న పబ్లిక్ ప్రైవేట్ ప్రజలు భాగస్వామ్యం (పి4)సర్వేను ఆయన పరిశీలించి సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ సర్వేలో సంక్షేమ సహాయ కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు.

## సమగ్ర నివేదికతో సర్వసభ్య సమావేశంకి రావాలి ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ



వేముల మేజర్‌న్యూస్: వేముల మండలంలో నేడు జరిగే మండల సర్వసభ్య సమావేశంకు మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతిఒక్కరూ తప్పకుండా సమగ్ర నివేదికతో సమావేశంకి రావాలి అని వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ అన్నారు. శు క్రవారం ఉదయం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ వేముల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనంనందు జరుగును అని కావున, మండల సాధారణ సర్వసభ్య సమావేశంకు సభ్యులందరూ హాజరుకావాలని మండలంలోని అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికతో సమావేశంకు రావాలి అని పేర్కొన్నారు. వేముల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశంకి జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు మరియు ఎంపీటీసీలు కో ఆప్షన్ సభ్యులు వీలు కలుగజేసుకుని తప్పక హాజరు కావాలన్నారు. ఆయా శాఖల అధికారులు తప్పకుండా సమగ్ర నివేదిక తో సమావేశంకి సమయ పాలన పాటించి రావాలన్నారు. ఎంపీపీ చల్లా వెంకట నారాయణ గంగాదేవి ఆద్వర్యంలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు అని భోజనం అనంతరం సమావేశం ముగుస్తుంది అని అన్నారు.

# పేరుకే మున్సిపల్ వైసీపీ పాలక వర్గం.. పనులన్నీ కూటమినేతులకే..!

ప్రోటోకాల్ విస్మరిస్తున్నావంటూ ఎమ్మెల్యే కమిషనర్ పై ఆగ్రహం..
మున్సిపల్ సమావేశంలో ఆందోళనకు దిగిన వైసీపీ కౌన్సిలర్..
టిడిపి వారు చెప్పారని బంకునుతొలగి చారు అంటూ 27వ కౌన్సిలర్ ధ్వజం.



బద్వేల్, మేజర్న్యూస్: బద్వేల్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రాసా భసాగా మారింది. పేరుకే మున్సిపాలిటీ వైసీపీ పాలకవర్గమని పనులన్నీ టిడిపి నేతలు చెప్పినట్టే చేస్తున్నారనిమున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పై వైసిపి పాలకవర్గం ద్వజం ఎత్తారు, మున్సిపాలిటీ కార్యాలయము నందు శుక్రవారం మున్సిపల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ లోకమల్ల రాజగోపాల్ రెడ్డి సారధ్యంలోఈ సమావేశాని ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ బద్వేల్ మున్సిపల్ అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదు అంటూ కమీషనర్ నరసింహారెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ శాసన సభ్యురాలుగా ప్రజలు ఎన్నుకున్నప్రజా ప్రతినిధిగా ప్రతి మున్సిపల్ సమావేశానికి ఎమ్మెల్యే తాను ఎమ్మెల్సీ సమావేశానికి హాజరవుతున్న అజెండాలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పేర్లు నమోదు చెయ్యకపోవడం ఏంటి అని అధికారులు హెచ్చరించారు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ అధికారులు ప్రోటోకాలను తప్పనిసరిగా పాటించేవారని కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎమ్మెల్యే అయినా నాకే అధికారులు ప్రోటోకాలను విస్మరించడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.బద్వేల్ మున్సిపాలిటీ పాలకవర్గం వైసపీ పార్టీకిచెందిన వారు అయినప్పటికీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మునిసిపల్ అధికారులు కౌన్సిలర్ పదవిలో ఉన్నా కూడా మున్సిపాలిటీ పరిధిలో పనులు చేయించుకోవాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా మనీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయంలో టిడిపి నేతలకు చెప్పినవారికివత్తాసు పలుకుతున్నారుఅని వారు చెప్పిన వారికి పనులు త్వరగా చేస్తున్నారని వైసీపీకి చెందిన వారికి పనులు జరగడం లేదనిమున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ వివరణ ఇవ్వబోతుండగా 30 మంది వైసిపి కౌన్సిలర్లు ఒక్కసారిగా ప్రశ్నించడంతో సభ రసాభాసగా మారింది. కమిషనర్గా విధులు చేరినప్పటి నుంచి ఆయన వార్డులలో పర్యటిస్తున్నప్పుడు ఆ వార్డు ప్రజా ప్రతినిధులు అయిన కౌన్సిలర్లను విషయం తెలపకుండా పర్యటించడం సమంజసము కాదని గతంలో పనిచేసిన మున్సిపల్ అధికారులు వార్డులలో పర్యటించేటప్పుడు ఆ వార్డు పరిధి లోనికి కౌన్సిలరకు నాయకులకు తెలిపేవారని ఏడవ వార్డు కౌన్సిలర్ నిలదీశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సమాచార చట్టం కింద మున్సిపాలిటీ పరిధిలోవాగులు వంకలు ఆక్రమణలకు సంబంధించి వైస్ చైర్మన్ హెూదాలో అడిగితే దానికి సరైన సమాధానం మున్సిపల్ సిబ్బంది ఇవ్వలేదని కౌన్సిల్లో సమావేశంలో మున్సిపల్ సిబ్బందిపనితీరు బాగా లేదని ఆయన ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ వివరణ ఇస్తూ సమాచార చట్టం కింద వివరణ కోరిన విషయం వాస్తవమే అని దానికి సంబంధించి సమాచార చట్టం ద్వారానే అందజేస్తామని అదేవిధంగా కోర్టు పరిధిలో ఉన్నవి ఇవ్వలేమని కౌన్సిల్ సమావేశంలో తెలిపారు. మైదుకూరు రోడ్డు రహదారి పక్కన తమ కిరాన బంకును టిడిపి నేతలు మేము వైసీపీ పార్టీకి చెందిన కౌన్సిలర్ కావడంతో అక్కస్సుతో టిడిపి వారు చెప్పిన మాటలు విని ఉద్దేశపూర్వకంగా కమీషనర్ తొలగిచారు అంటూ 27వ వార్డు వైసిపి కౌన్సలర్ శీలి రమాదేవి ఆగ్రహం వ్యక్తం చేస్తూ గత 10 సంవత్సరాలుగా కిరాన బంకు ద్వారా జీవనం సాగిస్తు బంకు ద్వారా ఆధారపడ్డ తన కుటుంబానికి జీవనోపాధి లేకుండా చేశారని అదే ప్రాంతంలో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న బంకులు వున్న తమది మాత్రమే తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బంకు తొలగింపపై ఎమ్మెల్యే కమిషనర్ ను వివరణ కోరగా బంకును స్వచ్ఛందంగా తొలగించాలని మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశామని బంకును తొలగించే విషయంపై జిల్లా కలెక్టర్ గారిని స్వయాన కలిసి వివరించాలనిని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తొలగించామన్నారు.

వారికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా మున్సిపల్ సిబ్బందితోనే తొలగించామని ఆయన తెలిపారు.అడిగిన విషయాలకు సమాధానం ఇస్తూ మా పరిధిలోని ప్రతి పనిని మా పరిధి లో ఉన్నవి త్వరగా చేస్తామని మా పరిధిలో లేని విషయాలను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకే చేస్తామని పాలక మండలి సభ్యులకు చెప్పిన పనులును అదేవిధంగా మున్సిపాలిటీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా మునిసిపల్ సిబ్బంది అనతి కాలంలోనే పనులు చేస్తున్నామని సభాముఖంగా ఆయన తెలిపారు. సమావేశానికి మున్సిపల్ వైస్ చైర్మన్ సాయికృష్ణ, గోపాల స్వామి వైసీపీ .టిడిపి కౌన్సిలర్లు మునిసిపల్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం పనులకు ప్రతిపాదనలు : మండల సమావేశంలో ఎంపిపి

సుండుపల్లె మేజర్ న్యూస్ : సుండుపల్లె మండలంలోని జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ప్రణాళిక ప్రకారం ప్రతిపాదనలు పంపనున్నట్లు సుండుపల్లె మండల పరిషత్ అద్యక్షులు రాజమ్మ, తెలిపారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో ఎంపిపి రాజమ్మ అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపీడీఓ సుధాకర రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధికి కలిసి పని చేయాల్సిన అవసరం వుందన్నారు.ఈ సందర్భంగా రాయవరం పంచాయతి సర్పంచ్ అహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా తీర్మానం చేసిన పనులు కూడా ఇప్పటివరకు మంజూరు కాలేదని దీంతో అభివృద్ధి కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో ఎంపిపి రాజమ్మ మాట్లాడుతూ నా గ్రామంలో చేసిన ప్రతిపాదనలు కూడా తీసేసి రాజకీయంగా కొందరు కొన్ని పనులు మంజూరు చేసుకున్నారని ఈ విషయంలో ఎంపిపిగా తాను పడాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.సమావేశంలో జాతీయ ఉపాధి హామీ పథకం ఏ పి ఓ మాలిక్ బాషా మాట్లాడుతూ వంద రోజుల పని పూర్తి చేసుకున్న కూలీలకు అదనంగా యాభై రోజులు పనిదినాలు పెంచుతున్నట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో భూగర్భ జలాలు అభివృద్ధి చేసుకోవడంలో భాగంగా ప్రతి గ్రామంలో పది ఫారం ఫాండ్ల నిర్మాణం చెట్టనున్నట్లు తెలిపారు.వచ్చే ఏడాది పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు తీసుకోనున్నట్లు తెలిపారు. ఎస్పిడీసీల్ ఏ.ఈ. రమేష్ బాబు మాట్లాడుతూలా ఓల్టేజ్ లేకుండా



చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి గ్రామ నీటి పథకానికి త్రీ ఫేస్ సరఫరాకు తిమ్మ సముద్రంలో పనులు ప్రారంభమయ్యాయని మండలంలోని అన్నిగ్రామాలలో జరుగుతాయని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారిని వనితా బాయి మాట్లాడుతూ ఇప్పటివరకు 80 మామిడి తోటలను సందర్శించినట్లు తెలిపారు.పూత ఎక్కువగా వుండడం వలన పిందె రావడానికి తోటలలో యాజమాన్య సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. తోటలలో 100మీటర్ల పొడవు వెడల్పు గల నీటి నిల్వ కుంటల నిర్మాణానికి 20 లక్షల రూపాయలు పూర్తిగా రాయితీ వుందని, మినీ ట్రాక్టర్లు రాయితీతో అందుబాటులో వున్నాయనీ తెలిపారు. సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు బాల చంద్రా రెడ్డి, రెడ్డెమ్మ, ఎంపీటీసీలు,సర్పంచ్ లు ,వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు ప్రసాద్, జయ సూర్య నాయక్, నాగరాజ నాయక్, నాగేంద్ర నాయక్, ఎం ఈ ఓ రవీంద్ర నాయక్ ఐ సి డి ఎస్,వైద్య, ఆర్ టి సి,రెవెన్యూ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ డాగ్ "మ్యాగి" సేవలు అభినందనీయం

జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు



రాయచోటి రూరల్, మేజర్న్యూస్: పోలీస్ జాగిలం "మ్యాగి" 11 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించి, పలు కీలక విధులను సమర్ధవంతంగా నిర్వర్తించడం అభినందనీయమని, జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ కార్యాలయంలోని వేదిక దగ్గర "మ్యాగి" పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మర్డర్లు, రేప్లు, దొంగతనం చేసిన వారిని గుర్తించడంలో నేర్పరిగా పేరున్న జర్మన్ షెఫర్డ్ జాతికి చెందిన జాగిలం "మ్యాగి"ని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సుదీర్ఘ కాలంపాటు పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి, పదవీ విరమణ సందర్భంలో కూడా సంపూర్ణ ఆరోగ్యం తో, చురుగ్గా ఉండేలా కంటికి రెప్పలా చూసుకున్న హ్యాండ్లర్ బి.మణిగండన్ను, (ఏ.ఆర్, హెచ్ సి. 849) జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు,ఈ జాగిలం 2015 వ సంవత్సరంలో చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం దిగువపూనేపల్లి గ్రామం నందు రేప్, మర్డర్ కేసును చేదించినందుకు గాను, అప్పటి అనంతపురం రేంజ్ డీఐజీ చేతుల మీదుగా, 250 రూపాయల క్యాస్ రివార్డ్ తీసుకోవటం జరిగింది.ఈ జాగిలం రాష్ట్రస్థాయిలో రెండు సార్లు సెలెక్ట్ అయ్యి మన రాష్ట్రం తరపున ట్రాకర్ విభాగం నందు 2016వ సం,, మైసూర్ లో మరియు 2017వ సం,, చెన్నై లో ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్ లో పాల్గొంది."మ్యాగి" పదవీ విరమణ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ.యం.వెంకటాద్రి , ఏవో, బి.క్రిష్ణుడు, ఆర్ఐ లు, వి.జె.రామక్రిష్ణ, టి.జాన్ జోషఫ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, పి.రాజారమేష్, ఆర్ఎస్ఐ లు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియూ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## విద్యార్థినిల భద్రత తమ చేతుల్లోనే

గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థినిలకు అవగాహన
ఏపీ మోడల్ స్కూల్ లో పర్యటించిన - సిఐ రోషన్..



వల్లూరు. మేజర్న్యూస్ విద్యార్థినుల తమ భద్రత తమ చేతుల్లోనే ఉందన్న భావనతో ధైర్యంగా వ్యవహరించాలని ప్రోత్సాహం కల్పించిన కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె రోషన్, కడప జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు వల్లూరు మండల పరిధిలోని గంగాయపల్లి ఏపీ మోడల్ స్కూల్ నందు పర్యటించిన సిఐ రోషిన్, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ లను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు, తమ భద్రత తమ చేతుల్లో ఉందన్న భావనతో ధైర్యంగా వ్యవహరించాలని అన్నారు, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే ఉపాధ్యాయులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు, అనంతరం హాస్టల్ గదులు, వంటశాల, విద్యార్థుల వసతి సదుపాయాలను పరిశీలించారు, ఆహార నాణ్యత పై విద్యార్థులతో మాట్లాడి తెలుసుకొని సూచనలు ఇచ్చారు, విద్యార్థులు తమ గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని భద్రతపరంగా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో వల్లూరు పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# రెవిన్యూ అధికారులను సన్మానించిన రేషన్ షాప్ డీలర్స్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా మదనపల్లె డివిజన్ తహసీల్దారుగా ధనంజయులు,సీఎస్డీటీగా ఫిరోజ్,డిప్యూటీ తహసీల్దారుగా బాబ్జి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో శుక్రవారం వారిని రేషన్ డీలర్లు షేక్ ఖాజా హుస్సేన్ ,టీవీ నాగేంద్ర బాబు,ఎస్.నౌషద్, ఎం.మనోహర, ఎస్.మల్లికా భాను తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అధికారులు ఎప్పటిలాగే రేషన్ డీలర్లకు సహకరించి,మా సమస్యల పట్ల పరిష్కారంచూపగలరని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అధికారులను వారు హృదయపూర్వకంగా అభినందించి,సన్మానం చేయడం జరిగింది.

# యంగ్ ఇండియా ఫౌండేషనుచే నేడు ఉచిత వైద్య శిబిరం

**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** ఈనెల 22 అనగా నేడు (శనివారం) వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో యంగ్ ఇండియా ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో పెద్దతిప్పసముద్రం మండలం, రంగసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్,దీర్ఘకాలిక కీళ్లు మరియు ఎముకల నొప్పితో బాధపడుతున్న వారికి వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని ప్రముఖ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించబడునున్నారు.డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ఆయుష్మాన్ భారత్ పథకాల ద్వారా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించబడునున్నారు.ముఖ్యంగా ఈసీజీ,ఎకో,ముందస్తుగా క్యాన్సర్ వ్యాధిని గుర్తించేందుకు పాప్ సీమర్ టెస్ట్ తదితర పరీక్షలు ఉచితంగా చేయబడునన్నారు.ఈ అవకాశాన్ని నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మరిన్ని వివరాలకు డాక్టర్ లోకేష్ భరణి 7799 110121,9535197749 మరియు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ 9916073322 అనే మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

## – 108 వాహనం అందుబాటులో లేకపోవడం ప్రధాన కారణం



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం, ములకల చెరువు మండల పరిధిలోని చెక్ పోస్ట్ వద్ద రామిరెడ్డి (55) అనే వ్యక్తి దుర్మరణం చెందాడు.వివరాల్లోకి వెళితే మండలంలోని దేవుల్ చెరువు గ్రామం, కాలవోళ్ళపల్లికి చెందిన రామిరెడ్డి వ్యక్తినిగుర్తుతెలియనివాహనం ఢీకొనడంతో తీవ్రమైన గాయాలతో రక్తపు మడుగులో పడి ఉన్న క్షతగాత్రుని 108 వాహనం నందు పోలీసుల సహాయంతో ములకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించిన అనంతరం 108 వాహనం నందు మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. మదనపల్లి జిల్లా ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ బాధితుడు శుక్రవారం మధ్యాహ్నం మరణించాడు.రామిరెడ్డి మరణించడానికి ఎక్కువగా రక్తస్రావం కావడం,108 వాహనం సరైన సమయానికి రాకపోవడం, ములకల చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహన సదుపాయం లేకపోవడం వంటి పలు కారణాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.ప్రజా నాయకులు అని చెప్పుకుంటున్న వ్యక్తులు ఇలాంటి సమస్యలు పట్టించుకోకుండా వారి వారి స్వలాభాల కోసం,అధికారం కోసం తపన పడుతున్నారు తప్ప ప్రజల సమస్యలను పట్టించుకుండే నాయకుడు లేడని,ప్రభుత్వ అధికారులు కూడా అదే ధోరణిలో ఉన్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# అర్హులైన పేదలకు ఇంటి పట్టాలను వెంటనే మంజూరు చేయాలి



## – సీపీఐ నాయకులు,ప్రజలు నిరసన

**ములకలచెరువు,మేజర్న్యూస్ :** సత్యసాయి జిల్లా,తనకల్లు మండలం సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి రెడ్డప్ప ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా,ముల కలచెరువు మండలం వ్యవసాయ మార్కెట్ యార్డు నందు నిరసన తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో ప్రకారం పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామ పరిధిలో మూడు సెంట్లు ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని శాసనసభ నందు కూటమి ప్రభుత్వం తీర్మానం మేరకు సంతోషం వ్యక్తం చేస్తున్నాం.తనకల్లు మండలం బొంతలపల్లి గ్రామం నందు సర్వే నెంబర్ 183/ఏలో నాలుగెకరాల 20 సెంట్లు విస్తీర్ణంలో సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ సత్యసాయి జిల్లా నాయకత్వంలో వేమయ్య జెండాలు పార్టీ గుడిసెలు వేయించడం జరిగింది.గత నాలుగు సంవత్సరాలుగా పోరాటం కొనసాగుతూనే ఉంది కానీ గత ప్రభుత్వంలో పేదలకు పట్టాలు ఇవ్వకుండా భూస్వాములకు,కబ్జాదారులకు దోచిపెట్టడానికి ప్రయత్నించింది. ఈ రోజున నిరసన కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం సత్యసాయి జిల్లా కదిరప్ప హాజరై పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వడంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయన్నారు.పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గాల దరి దాపకు చేరకుండా నాయకత్వం వహించిన కొంత మంది వారి వారి స్వార్థ స్వభావాల కోసం ప్రభుత్వ భూములు కాజేస్తున్నారని,ఇప్పుడైనా ప్రభుత్వం మేల్కొని పేద ప్రజలకు న్యాయం చేస్తారని కదిరప్ప డిమాండ్ చేశారు.సత్యసాయి జిల్లా దళిత హక్కుల పోరాట సమితి అంజన బాబు మాట్లాడుతూ 75 సంవత్సరాలు కాలంలో నిరుపేదలకు సరైన న్యాయం జరిగింది లేదు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాల వ్యవధిలో నిరుపేదలు నిరుపేదలగానే ఉన్నారు దళితులకు సరైన తిండి లేక సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వాలు ఆర్భాటాలు చేస్తున్నాయే తప్ప పేదలకు ఒరిగిందేమీ లేదు ఇప్పుడైనా కూటమి ప్రభుత్వం పేదలకు సరైన రీతిలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తంబళ్లపల్లి నియోజకవర్గం, ములకల చెరువు మండలం సిపిఐ కార్యదర్శి అంజనప్ప మాట్లాడుతూ భూమికోసం గుత్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీదేనన్నారు.పక్క గ్రామాల నుండి పక్క మండలాల నుండి పక్క జిల్లాల నుండి కూలి పనులకు వస్తుపోతూ రాత్రి వేళలో రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారు, అత్యాచారాలకు గురవుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడానికి ఇళ్ల పట్టాలు ఇస్తే సులువుగా ఉంటుందని కోరడమైనది. మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో పేదలకు ఒరిగిందేమీ లేదు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పేదలకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చౌడప్ప మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుండి జానెడు స్థలము కోసం ఎన్నో పోరాటాలు చేస్తున్న ఇంతవరకు పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయలేదు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గాల పేదలు పాల్గొనడం జరిగింది. బహుజన పార్టీ తంబళ్లపల్లి నియోజకవర్గం సోము మాట్లాడుతూ ఇంటి పట్టాలు మంజూరు చేసేంతవరకు ఉమ్మడి జిల్లాల పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సత్యసాయిజిల్లావ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శులు రమణ, కొండప్ప, తంబళ్లపల్లి నియోజకవర్గం రైతు సంఘం కార్యదర్శి సహాయ కార్యదర్శి మల్లికార్జున, రమేష్, రవి,పాపులమ్మ,ఆటో కార్మికులు,ములకలచెరువు మండలం వ్యవసాయ కార్మికసంఘంనిజాముద్దీన్ ,శివప్ప,రమణప్ప, రవణమ్మ,కనకమ్మ,ఆదిలక్ష్మి,రామలక్ష్మి, లక్ష్మీదేవి, శంకరమ్మ,తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ట్రాఫిక్ నిబంధనలు,చట్టాలపై విశ్వం హైస్కూల్ విద్యార్థులకు అవగాహన

## – ముదివేడు పోలీస్ స్టేషన్ సందర్శన

**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలో గల విశ్వం హైస్కూల్ సీ.బీ.ఎస్.ఈ ఆరవ తరగతి విద్యార్థులు ముదివేడు పోలీస్ స్టేషనును శుక్రవారం సందర్శించారు.ఇందులో భాగంగా అక్కడి కార్యకలాపాలను,విధులను తెలుసుకొని రోడ్డు ప్రమాదాల నివారణ భద్రతా చర్యలు మరియు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన పెంపొందించుకున్నారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ఆరవ తరగతి విద్యార్థులు సాంఘిక శాస్త్రంలోని పాఠ్యాంశం పూర్తిగా అర్థం చేసుకున్నారు. నిజ జీవితంలో పరిజ్ఞానాన్ని అవసరమైనప్పుడు ఉపయోగించుకోగలరు.శాంతిభద్రతలను సంరక్షిస్తూ ప్రజల జీవితాలకు,ఆస్తులకు రక్షణ కల్పిస్తూ నేరాలు,విధ్వంసాలు జరగకుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీస్. అన్యాయాన్ని అరికట్టడంలో నేరగాలను పట్టడంలో కీలకపాత్ర వహిస్తారని చట్టం న్యాయాన్ని పాటించే విధంగా ప్రజలను గైడ్ చేస్తారని అత్యవసర పరిస్థితిలో ఎంతో ఉపయోగకరంగా ఉంటారని విద్యార్థులు తెలుసుకోవడంజరిగింది.పోలీసులుసమాజంలో శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ వారు సహాయపడతారని విద్యార్థులు అవగాహన చేసుకున్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు సహాయపడిన



పోలీస్ సిబ్బందికి ఇందులో పాల్గొన్న స్కూల్ వైస్ ప్రిన్సిపల్జీవన్,ఉపాధ్యాయులకుస్కూల్ యాజమాన్యం ఎం.ప్రభాకర్ రెడ్డి స్కూల్ ప్రిన్సిపల్ రోజ్లిన్ ప్రియా అకాడమిక్ అడ్వైజర్ కాసయ్య కృతజ్ఞతలు, ధన్యవాదాలుతెలిపారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.

# నియోజకవర్గం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయండి



## – ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు అసోసియేషన్ నాయకుల విజ్ఞప్తి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిపిఐ,ఏఐటీయూసీ నాయకులు శుక్రవారం స్థానిక మదనపల్లి ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషాను ఆయన నివాసంలో కలిసి త్వరలో జరుగబోవు బడ్జెట్ సమావేశాల్లో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై గళం విప్పాలని వినతిపత్రం అందజేశారు.అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సిపిఐ రాష్ట్ర సమితిసభ్యులు తోపు కృష్ణప్ప సిద్ధారెడ్డి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సాంబశివలో మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ ఆర్థిక మోసాలకు బలైలక్షలాదిమంది కస్టమర్లకు ఏజెంట్లకు సత్వర న్యాయం సేకూర్చుటకుగాను ఈ క్రింది సంతకాలతో కూడిన విజ్ఞాపనను రాష్ట్ర ముఖ్యమంత్రికి సమర్పించుట గురించి అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం ఎనిమిది రాష్ట్రాల్లోనే 32 లక్షల మంది నుండి పలు స్కీములు పేరుతో ప్రత్యక్షంగా 6380 కోట్లను డిపాజిట్ రూపంలో స్వీకరించి మన రాష్ట్రంలో 19.52 లక్షల మంది నుండి 3,936 కోట్లను సమీకరించి పరివార్ స్కీముల పేరుతో మరికొన్ని కోట్లు సమీకరించింద న్నారు.కంపెనీ చైర్మనుగా ఉన్న అవ్వ వెంకట రామారావు ఆయన సోదరులు కంపెనీ డబ్బును ఒక్కొక్కరు వందల కోట్లు వ్యక్తిగత ఆస్తులుగా కుటుంబ సభ్యుల పేరా బినామీ పేరా పెద్ద మొత్తాలను దాచుకొని కంపెనీ బోర్డ్ తిప్పేశారని ఆరోపించారు.కంపెనీ ఆర్థిక నేరాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి గత పాలనలో సమయంలో వారి పరిశీలనలోకి వచ్చిన అంశాల్ని తెలియ జేయడం జరుగుతుందన్నారు. ఇండ్ల స్థలాలకు పనికి వచ్చే వాటిని చిన్నచిన్న ప్లాట్లుగాను వేసి ఫ్లాట్లుగా డిపార్ట్మెంట్లకు బయట కొనుగోలుదారులకు బహిరంగ వేలం ద్వారా విక్రయించి అత్యవసర వైద్య,విద్య బిడ్డల పెళ్లిలకు లాంటి అవసరాలు ఉన్నవారికి లక్షలు డిపాజిట్ చేసిన చిన్న పొదుపుదారులకు తక్షణం చెల్లింపులకు తగిన ఏర్పాట్లు చేసి మరో డిపాజిట్ దారుడు బలికాకుండా ఆదుకోవాలన్నారు.ప్రజాప్రతినిధిగాతమ పలుకుబడిన ఉపయోగించి ఆయా వేదికల్లో ఈ బాధ్యతల సమస్యలను ప్రస్తావించుతోపాటు సీఎం,డిప్యూటీ సీఎంలకు తమ పేరుతో లేఖలు పంపి త్వరితగతిన మన నియోజకవర్గంలోనే బాధితులకు న్యాయం చేకూర్చాలన్నారు.దీనిపైఎమ్మెల్యేస్పందించి నియోజకవర్గంలోనిఅగ్రిగోల్డ్బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని,ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికితీసుకెళ్తాననిహామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్నాయకులుజీవి వెంకటరమణారెడ్డి, మోహన, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రీ సురేష్ కుమార్,గణేష్ పాల్గొన్నారు.

# టమోటా రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

## – ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం– సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ తదితరులతో మార్కెట్ యార్డు సందర్శన



**మదనపల్లె టౌన్,మజర్ న్యూస్ :** టమోటా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేం దుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం మదన పల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ అధికా రులతో కలసి మార్కెట్ యార్డును సందర్శించారు.శు క్రవారం స్థానిక కార్యదర్శి ఛాంబర్ నందు రైతులు మార్కెట్ కమిషన్ ఏజెంట్లతో జరిగిన సమా వేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా టమోటోకు మార్కెటులో పలుకుతున్న ధరలు, డిమాండ్,పెట్టుబడి, ఖర్చులపై ఆరాతీ శారు. సబ్ కలెక్టర్ ధరల పట్టికను మార్కెటుకు వస్తున్న దిగు బడులను గురించి ఆరా తీశారు.ప్రస్తుతం టమో టా ధరలు నిరాశజనకంగా ఉన్నా యని రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో టమోటా రైతులకు గిట్టుబాటు ధరలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ సంద ర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టం కలగ కుండా అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.



అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు అందించే బాధ్యత కూడా ప్రభుత్వాని దేనన్నారు. రైతులకు ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే ఆదుకోవడానికి ముందు వరుసలో ఉంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోమార్కెటింగ్ఎడి త్యాగరాజు,మార్కెట్ యార్డ్ కార్యదర్శి అబిలాష్, షంషీర్,ముసలికుంట నాగయ్య,ఖాసీం మరియు రైతులు పాల్గొన్నారు.

# పి4 సర్వేకి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలి

## – కమిషనర్ జి.వి.పల్లవి వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** అత్యంత నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతేకంగా రూపొందించినదే (పబ్లిక్ -ప్రైవేట్ – పీపుల్ పార్టనర్షిప్) పి4 సర్వే అని బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ జి.వి.పల్లవి తెలిపారు.ఈ సర్వే ఈ నెల 20వ తేదీ నుండి మర్చి 2వ తేదీ వరకు సచి వాల యం సిబ్బంది చేత నిర్వహించబడు తుందన్నారు.ఈ సర్వే నందు అత్యంత వెనుకబడిన 20% మందిని గుర్తించి వారికి మెరుగైన సహాయం చేయటం కోసం జరుగుతున్నదన్నారు.ఈ సర్వేను సకాలంలో పూర్తి చేయుటకు,సచివాలయ సిబ్బందికి ప్రజలు అందరూ సహకరించాలని సూచించారు.ఇది ప్రజల ఇంటి ఆర్థిక స్థితిని అంచనా వేయడం కొరకు మాత్రమేనని స్పష్టం చేశారు.ఈ సర్వే చేయడం ద్వారా వారికి ఎటువంటి పథకాలు రాకుండా ఉండవని,దీనిపై ప్రజలకు సచివాలయ సిబ్బంది అవగాహన కల్పించి పి4 సర్వేని నిర్వహించాలని స్పష్టం చేశారు.

# భూగర్భ జలాలను పెంపొందించడమే వాటర్ షెడ్ ఉద్దేశ్యం

## – సర్పంచ్ బుడ్డన్న ఆధ్వర్యంలో ఘనంగా వాటర్ షెడ్ యాత్ర ప్రారంభం

**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** భూగర్భ జలాలను పెంపొందించడమే వాటర్ షెడ్ పథకం యొక్క ముఖ్యఉద్దేశ్యమని ప్రజాప్రతి నిధులు,అధికారులు తెలిపారు.శుక్రవారం దుబ్బి గానిపల్లె సర్పంచ్ బుడ్డన్న ఆధ్వర్యంలో వాటర్ షెడ్ యాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది.ఈ కార్యక్ర మానికి పిఓ ఖాజా మొయినిద్దీన్,జేఈ ప్రత్యూష, టీఓలు మల్లికార్జున, ధర్మేంద్ర,కాత్యాయని,ఉప సర్పంచ్ సుధాకర్,రాజగోపాల్ హాజరయ్యారు. ఇందులో భాగంగా మొక్కలు నాటి వాటికి నీరు పోశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లా డుతూ భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింద న్నారు.వాటర్ షెడ్ పథకంలో భాగంగా ఎన్ఆర్ఎం స్కీం కింద 27 పనులకుగాను రూ.38.57 లక్షలు,పీఎస్ఐ స్కీం కింద 59 మంది రైతులకుగాను రూ.12.50 లక్షలు,ఈపీఏ స్కీం కింద తొమ్మిది పనులకుగాను రూ.3.12 లక్షలు





మంజూరయ్యాయన్నారు.అదేవిధంగా ఎన్ఆర్ఎం పథకంలో చిన్న ఊట కుంటలు (21),రాతి కట్టడాలు (4),డగౌట్ ఫాండ్ (1),ఫారం ఫాండ్ (1)పీఎస్ఐ పథకం కింద ట్రాక్టర్ మడకలు, ఆయిల్ ఇంజన్,తార్పాలిన్లు,స్ప్రేయర్ మిషన్లు, పివిసి పైపులు పొందవచ్చునన్నారు.ఇక ఈపీఏ పథకం కింద సోలార్ గ్రిడ్,సిమెంట్ బెంచెస్, అనిమల్ హెల్త్ క్యాంప్స్ నిర్వహించు కోవచ్చున న్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.అనం తరం సర్పంచ్ బుడ్డన్న మాట్లాడుతూ వాటర్ షెడ్ పథకం అన్న దాతలకు ఓ వరం లాంటిద న్నారు.అర్హత కలిగిన ప్రతి రైతు ఈ వాటర్ షెడ్ పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛదివస్కార్యక్రమంపై క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేశారు.చివరగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం



**చిట్వేలి మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంకిశోరీ వికాసంలో భాగంగా బేటీ బచావో– బేటీ పడాలో కార్యాక్రమంను గ్రామ సచి వాలయం స్థాయిలో ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు, చిట్వేల్ పరిధిలో ఉన్న 27 గ్రామ సచివాలయాలలో నిర్వహించడం జరిగింది. ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ కార్యక్రమంలో కిశోరీ బాలికలకు, తల్లి దండ్రులకు ఆడపిల్లకు జన్మనివ్వడం, వారికి చదువు ఎంత అవసరమో, చిన్న వయస్సులో పెళ్ళి చేస్తే కలిగేనష్టాలనుగురించితెలియజేశారు.కార్యక్రమంలోసూపర్వైజర్లు వసుంధ రమ్మ,సురేఖ,జి.యం.యస్.కె. శారద, ఏ.ఎన్.యం. పద్మావతి. పాల్గొన్నారు

# దళిత రిటైర్డ్ ఎస్సై భూమిని ఆక్రమించిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

## – నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలనీ ప్రజా సంఘాల డిమాండ్

**రామాపురం మేజర్న్యూస్:** రామాపురం మండలం గాలం గుండ్లపల్లికు చెందిన దళిత రిటైర్డ్ ఎస్.ఐ. టి. వెంకటపతి భూమిని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి న్యాయవాది టి. ఈశ్వర్, భారతన్యాయవాదుల సంఘం అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు టీ.వీ రమణ, ఎం. రవిశంకర్, డి నాగ ముని, ఎం. శివకుమార్, రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు టి రమేష్, ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాసులు శుక్రవారం ఆ గ్రామాన్ని సందర్శించి ఆక్రమణకు గురైన దళిత రిటైర్డ్ ఎస్సై వెంకటపతి భూములను రికార్డులను పరిశీలించారు. గ్రామస్తులను విచారించి వాస్తవాలను తెలుసుకున్నారు. రిటైర్డ్ ఎస్ఐ వెంకట పతి కల్పనాయిని చెరువు గ్రామం సర్వేనెంబర్ 50/1 లో ఏ 4.46 సెంట్ల పట్టా భూమిని 2008 సంవత్సరంలోనే కొని అను భవంలో ఉన్నప్పటికీ పక్కనే ఉన్న భూ యజమానులు అయిన రాచమల్లు ప్రసాద్, రాచమల్లు రమేష్, రాచమల్లు వెంకటరమణలు రిటైర్డ్ ఎస్ఐ పట్టా భూమిని సుమారు 1.50 సెంట్లు ఆక్రమిం చారని వారు అన్నారు. భూమికి సంబంధి



.ంచిన రికార్డులు కూడా స్పష్టంగా ఉన్నాయని వారు తెలిపారు. ఈ విషయం గురించి రెవెన్యూ అధికా రులు, పోలీసులు సైతం ఆ భూమి రిటైర్డ్ ఎస్ఐ వెంకటపతి దే అని నిర్ధారించి నప్పటికీ రిటైర్డ్ ఎస్సై వెంకటపతి దళితుడనే ఒక చిన్న చూపుతోనే అతనిపై సదరు వ్యక్తులు దౌర్జన్యం చేస్తూ దాడికి దిగుతున్నారని ప్రజాసంఘాల నాయకులు ఆరోపిం చారు. దళితుడైన రిటైర్డ్ ఎస్ఐ భూమిని ఆక్రమించిన నేరానికి సదరు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అత్యాచా రాల నిరోధక చట్టం సెక్షన్ 3(1), 329(3), 324(4) 115(2) దీమీ ప్రకా రంకేసునమోదుచేసిశిక్షించాలనిప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# దళితులకు న్యాయం చేయండి సారు..?

## తహసిల్దార్కు వినతి పత్రం ఇచ్చిన దళితులు

**నందలూరు మేజర్న్యూస్:** నందలూరు మండలంలోని పాటూరు పంచాయతీ పరిధి లో గల యెర్రి పాపయ్య గారి పల్లి దళితులు శుక్రవారం మండల తహసిల్దార్ కు తమకు న్యాయం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వివరాలోనికి వెళ్తే ఎర్రి పాపయ గారి పల్లి నుండి కాసులు గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఉన్న రహదారిని కాదని దళితవాడలోని ఇళ్లను తొలగించి భారీ రహదారి చేయాలని కొంతమంది పలుకుబడి గల వ్యక్తులు ఈ మధ్యకాలంలో ఎమ్మార్వో వద్ద వెళ్లి అర్జీలు సమర్పించాలని వారు వా పోయారు. గత 20 సంవత్సరాల నుండి లక్ష్మీనరసింహస్వామి ఆల యంలో పూజలు నిర్వహిస్తున్నది తామేనని , ఏ రోజు ఎవరు ఈ ఆలయానికి వచ్చి పూజలు నిర్వహించిన దాఖలాలు లేవని, ఆలయం పూర్తిగా శిథిలా వస్థలో ఉందని అయినప్పటికీ పట్టించుకున్న వారే కరువయ్యారని వారు అన్నారు. ఈ ప్రాంతంలో ఒక కార్పొరేట్ పాఠశాల ఏర్పాటు చేసి దానికి రహదారి కోసం ఈ ఏర్పాట్లు చేస్తున్నారని ఆ దళిత వాడ ప్రజలు అంటు న్నారు. ఉత్సవాల సమయంలో మాత్రమే ఈ ఆలయానికి వచ్చే భక్తులు కి ఉన్న రహదారి సరిపోతుందని అలా కాక డీకేటి స్థలంలో పట్టా చేసుకొని నిర్మించిన పాఠశాలకు రహదారి అనేది లేదని ఆ పాఠశాల కోసం కొంత మంది పలుకుబడి కలిగిన నాయకులు కలిసి దళితవాడని ఖాళీ చేసే దిశగా ముందుకు పోవడం ఎంతవరకు సమంజసమని వారు విమర్శిస్తున్నారు. అర్జీని పరిశీలించిన తహసిల్దార్ దీనిపై పూర్తిగా విచారించి తగు న్యాయం చేస్తానని తమకు హామీ ఇచ్చారని అర్జీదారులు అన్నారు.

# విశ్వం కళాశాలలో ఘనంగా సిఎస్సి అసోసియేషన్ ప్రారంభం

## – ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ డా.షేక్ నజీరా





**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలో గల విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు సిఎస్సి బ్రాంచ్ విద్యార్థులకు ఉపయోగపడేటట్లు అసోసియేషనుని శు క్రవారం ఘనంగా ప్రారంభించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ కలికిరి నుంచి సిఎస్సి హెచ్.ఓ.డి మరియు ప్లేసిమెంట్ ఆఫీసరుగా పనిచేస్తున్న ప్రొఫెసర్ డా.షేక్ నజీరా మరియు జియోలో సొల్యూషన్ ఆర్కిటెక్టుగా పనిచేస్తున్న సిదేశ్వర,ముఖ్య అతిథులుగా పాల్గొని అసోసియేషనుని ప్రారంభించారు.అనంతరం డాక్టర్ షేక్ నజీరా మాట్లాడుతూ సిఎస్సి విభాగంలో క్లౌడ్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు.తరువాత జియో కంపెనీ నుంచి విచ్చేసిన సిద్దేశ్వర మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ఉద్యోగాలు ఎలా సంపాదించాలని తెలియజేశారు. అనంతరం సి.ఎస్.సి హెచ్ఓడి డాక్టర్ వసంత్ సెల్వ కుమార్ మాట్లాడుతూ ఈ అసోసియేషన్ నందు విద్యార్థులను అభివృద్ధి చేయడానికి వివిధ కార్యక్ర మాలు నిర్వహిస్తామని తెలిపారు. తరువాత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ సిఎస్సి విద్యార్థులను అధ్యా పకు లను అసోసియేషన్ ప్రారంభించి నం దుకు అభి నందించారు. ఇలాంటి కార్యక్రమాలు సిఎస్సి డిపార్ట్మెం టులో ఇంకా చాలా జరిగాలని తెలిపారు. కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తరచూ ఇలాంటి కార్యక్రమాలు జరగాలని దీని ద్వారా విద్యార్థులు కొత్త టెక్నాలజీలో అభివృద్ధి చెందుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలికిరి జేఎన్టీయూ ప్రొఫెసర్ డా.షేక్ నజీరా,జియోలో పనిచేస్తున్న సిద్దేశ్వర,కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన భాగవత సప్తహ కార్యక్రమం



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భాగవత సప్తః కార్యక్రమం ఆరు రోజులపాటు నిర్వహించి శుక్రవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా భక్తులు ఆలయ ప్రాంగణాల్లో కలశ ప్రదర్శన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా దాతల గ్రామస్తులు సహకారంతో అన్న ప్రసాదాలు చివరి రోజు వన్నెపూసపల్లి డీజిల్ బంక్ కృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాల పర్యవేక్షణ సమాజ అధ్యక్షులు నారాయణరెడ్డి జయరామిరెడ్డి వీరాంజనేయరెడ్డిలు ఏడు రోజులు కార్యక్రమ విజయవంతానికి కృషి చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయం ట్రస్ట్ అల్లం రంగనాయకులు రంగనాథ స్వామి చరిత్ర పుస్తకాలను చర్లపల్లి బాబుకు అందజేశారు వాటిలో భాగంగా గోవింద నామ పుస్తకాలను సమాజ అధ్యక్షులు నారాయణరెడ్డి భాగవత పండితులు సేవకులకు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో రాయలసీమ భాగవత భక్తి సమాజ మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి భాగవత సమాజ పండితులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభను జయప్రదం చేయండి:-సిపిఐ

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : కరువు,వలసలు,ఆత్మహత్యలకు నిలయమైన రాయలసీమకు శాశ్వతం పరిష్కారం,పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి జాల హృదయ్నాథ్,మండల నాయకులు పెద్దుల్లపల్లి ప్రభాకర్ తెలిపారు. శ్రీశైలం జలాశయం కనీసం నీటిమట్టం 854 అడుగులకు వస్తే కానీ రాయలసీమకు నీటిని తరలించే ముఖద్వారం పోతిరెడ్డిపాడుకు నీరందదని శ్రీశైల నీటిమట్టం 834 అడుగులకు రాకముందే విద్యుత్ అవసరాల పేరుతో ఆటో తెలంగాణ,ఇటు ఏపీ రాష్ట్ర ప్రభుత్వాలు నీరు తోడేసుకోపోతున్నాయి తుంగభద్ర హెచ్ ఎల్ సి,ఎల్ ఎల్ సి,కే సి కెనాల్ ఏస్ ఆర్ బీ సీ కి రావలసిన నికర జలాలు కూడా అందడం లేదు.మిగులు జలాల ప్రాజెక్టులు గాలేరు నగరి,హంద్రీనీవా,తెలుగు గంగ వెలుగొండ ప్రాజెక్టుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. పోలవరం ను పూర్తిస్థాయిలో నిర్మించి కృష్ణ డెల్టాను స్టిరీకరించి తద్వారా శ్రీశైలం క్యారీ ఓవర్ నీళ్లను అందుబాటు చేసే ఆలోచన కూడా ఆవిరి చేస్తూ పోలవరం సామర్థ్యం తగ్గించే కుట్ర జరుగుతున్నది. నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపి కరువు ప్రాంత పీడిత ప్రజలకు త్రాగునీరు, కనీసం ఒక పంటకు సాగునీరు అందించి ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం నదులు అనుసంధానం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ నీటి వివాదాలను జటిలం చేస్తూ ఓటు బ్యాంకు రాజకీయలకు వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాలను కాలరాస్తున్నది. కళ్ళ ముందే అన్యాయం జరుగుతున్న నిలదీయాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నయి. ఈ నేపథ్యంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు,పంట కాలువలకు పూర్తి నిధులు నీటి కేటాయింపులు చేసి నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం ద్వారా ప్రతి గ్రామానికి త్రాగునీరు,ప్రతి ఎకరాకు సాగునీరు సాధన కోసం భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించేందుకు ఫిబ్రవరి 22 23 24 తేదీల్లో కడపలో జరుగు ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభను జయప్రదం చేయవలసిందిగా వారు పిలుపునిచ్చారు.

## మండలం లో పి4 సర్వే



జమ్మలమడుగు (మైలవరం)మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి4 సర్వే మండలంలోని ప్రతి ఒక్కరు సహకరించాలని మండల స్పెషల్ ఆఫీసర్ పిచ్చేశ్వరరావు తెలిపారు. నిరుపేదలైన ప్రజలకు సంఘంలో ఆర్థికంగా బాగా ఉన్న వ్యక్తుల నుండి ఆర్థిక మరియు గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడమే పి4 సర్వే యొక్క ముఖ్య ఉద్దేశము. ప్రస్తుతము ప్రభుత్వము అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్నియు యధాతథంగా ఉంటాయి. కావున ప్రజలు ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా సచివాలయ సిబ్బంది మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ కుటుంబ సమాచారం ఇచ్చి పి4 సర్వే చేయుటకు సహకరించవలసిందిగా కోరడమైనది అని ఎంపీడీఓ రామచంద్రారెడ్డి తెలిపారు.

# గ్రూప్ 2 అభ్యర్థులకు న్యాయం చేయాలని పరీక్షలలో రోస్టర్ విధానాన్ని సరిచేయాలి : డివైఎఫ్ఐ




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 23న జరిపే గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలలో రోస్టర్ విధానం సరి చేయాలని కోరుతూ గ్రూప్-2 అభ్యర్థులకు న్యాయం చేయాలని డిఐఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ కోరారు.శుక్రవారం నాడు జమ్మలమడుగు పట్టణంలోని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల తర్వాత గడిచిన ఏడు సంవత్సరాల తర్వాత నిరుద్యోగులు ఉద్యోగాల భర్తీకి పరీక్షలకు సిద్ధం అవుతున్న తరుణంలో ఒక వైపు పరీక్షలు జరుగుతున్నాయి అన్న ఆనందపడాలో,మరో వైపు రోస్టర్ విధానం సరిగ్గా లేదని బాధపడాలో తెలియని అగమ్యగోచరంలో అభ్యర్థులు ఉన్నారన్నారు. గత ప్రభుత్వం అనేక పోరా టాల తర్వాత గ్రూప్ 2లో 899 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిందని అయితే రోస్టర్ పాయింట్స్ లో మిస్టేక్స్ ఉన్నాయని నిరుద్యోగులకు తీవ్ర ఆందోళన చెందుతున్నారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఏపీపీఎస్సీ చూడాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది అన్నారు. ఆంధ్రప్రదేశ్లో గ్రూప్-2 మెయిన్స్ పరీక్షల కొరకు సుమారు 92,250 మంది అభ్యర్థులు ఫిబ్రవరి 23వ తేదీన జరిగే మెయిన్స్ పరీక్షలకు జరుగుతాయా లేదో అనే గందరగోళానికి గురువారం హైకోర్టు స్పష్టత ఇచ్చింది అన్నారు. అయితే రోస్టర్ పాయింట్స్ మిస్టేక్స్ సరిచేయకుండా అభ్యర్థులకు న్యాయం జరగదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని అభ్యర్థులకు అనుమానాలకు నిష్పత్తి చేయాలని కోరారు. గత రెండు వారాల నుండి నిరుద్యోగులు మానసిక వేదనతో సతమవుతున్నారన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఐదేళ్ల తర్వాత వచ్చిన నోటిఫికేషన్ కావడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారు అన్నారు. నోటిఫికేషన్ లో రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని గతంలోని ఈ ప్రభుత్వం అంగీకరించిందని ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని విమర్శించారు. రోస్టర్ విధానంలో తప్పులు ఉండటం వలన గతంలో కోర్టులు తీర్పుల ద్వారా కొన్ని రాష్ట్రాలలో నోటిఫికేషన్లు సైతం రద్దు చేయడం, ఉద్యోగం చేస్తున్న వారికి సైతం తొలగించడం జరిగిన సందర్భాలు అనేక ఉన్నా యని తెలిపారు.ఇటీవల కాలంలో జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఇదే సంఘటన జరిగిందని గుర్తు చేశారు. గ్రూప్ 2 అభ్యర్థులకు రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దాలని కోరారు రోస్టర్ సరిచేసి ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి బాధ్యత పెట్టిందన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పోస్టర్ పాయింట్స్‌లు జరిగే మిస్టేక్స్ సరిచేసి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు జావీద్, బన్నీ పాల్గొన్నారు.

# దోమల నియంత్రణ - మనందరి బాధ్యత

### ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మొద్దీన్



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : పులివెందుల అర్బన్ పరిధిలోని యరగుడిపల్లె లో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మొద్దీన్ ఆధ్వర్యంలో ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించి, ఆశా కార్యకర్తల నిర్వహిస్తున్న లార్వా సర్వేను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమములో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మొద్దీన్ మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని, ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చెయ్యాలని, ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాదుల గురించి అవగాహన కల్పించాలని, తప్పని సరిగా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తల దగ్గర టార్చ్ లైట్ తో లార్వాను గుర్తించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమకాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలి అని డాక్టర్:ఖాజా మొద్దీన్ అన్నారు. కార్యకమములో డాక్టర్: శాంత కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ఆరోగ్య కార్యకర్త నాగమణి ఆశా కార్యకర్త రాజమ్మ పాల్గొన్నారు.

# పరీక్షలు, మానసిక ఒత్తిడి పై అవగాహన

### లిమానసిక ఒత్తిడి జయిస్తే - విజయం మన సొంతంలి రొటేరియన్ నాగేశ్వర్ రెడ్డి





పులివెందుల రూరల్, మేజర్ న్యూస్: పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ త్రివేణి అధ్యక్షతన పరీక్షలు - మానసిక ఒత్తిడి అనే అంశం పై శుక్రవారం విద్యార్థిని లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ వ్యాఖ్యాత రొటేరియన్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడితే విజయం మన సొంతం అవుతుంది అని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి రీల్ హీరోలకు కాకుండా రియల్ హీరోలైన మన తల్లిదం డ్రులకు ప్రాధాన్యత ఇవ్వాలని, కొంతమంది కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరిన వారి గురించి భౌతికంగా దివ్యాంగురాలు అయిన ఐఏఎస్ బాల లత, అక్షయ కుమార్ ఐపీస్, కృష్ణతేజ ఐఏఎస్ లు విజేతలైన వారి గురించి,వారు శ్రమించిన విధానాన్ని వివరించారు.పరీక్షలు ఎలా రాశావాని పబ్లిక్ అడుగుతారు కాబట్టి వీటిని పబ్లిక్ పరీక్షలు అంటారు అని ఆ సమయంలో సహజం గానే విద్యార్థి పై ఒత్తిడి పెరుగుతుంది. ఒత్తిడి మంచిదే గాని పరీక్షలపై ప్రభావం చూపేలా ఉండకూడదు అని, తల్లిదండ్రులు కూడా పరీక్షలు అనే భయాన్ని విద్యార్థి పై పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఒత్తిడి కి గురికాకుండా తగిన సమయాన్ని విశ్రాంతి, నిద్ర,కొంత సమయాన్ని పరీక్షలకు కేటాయిస్తూ పరీక్షలకు వెళ్లే ముందు ఎలాంటి గందరగోళం కి గురి కాకుండా కొత్త విషయాలు కాకుండా ఇంతవరకూ ఏవైతే బాగా చదివి ఉంటామో అవే మరోసారి జ్ఞాపకం తెచ్చుకోవడం ఎంతో ప్రయోజనం అన్నారు. అలాగే పరీక్షల సమయంలో తీసుకోవలసిన మసాలాలు, జంక్, ఫాస్ట్ ఫుడ్, శీతల పానీయలు కాకుండా, మజ్జిగ, టెంకాయ నీరు, సులువుగా జీర్ణం అయ్యే ఆహారాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపక బృందం రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పి4 సర్వేకు ప్రజలు సహకరించండి

### పురపాలక కమిషనర్ రాముడు



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగ స్వామ్యంతో (పి 4) ప్రతి ఇంటికి అభివృద్ధి, ప్రతి జీవితానికి ప్రగతి, ఏ కుటుంబం కుడా వెనుక పడకుండా సమ్మిళిత వృద్ధిని సాధించడం పి 4 లక్ష్మని పురపాలక కమిషనర్ రాముడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పత్రికాముఖగా తెలియజేస్తూనిరుపేదలైన ప్రజలకు సంఘంలో ఆర్థికంగా బలోపేతమైన వ్యక్తుల నుంచి ఆర్థిక మరియు మౌళిక సదుపాయములు కల్పించుట దీనియొక్క ముఖ్య ఉద్దేశ్యమని, ప్రస్తుతము ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అన్ని యథాతథంగా ఉంటాయని కావున ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా సచివాలయ సిబ్బంది ఫిబ్రవరి 20 వ తేది నుండి మార్చి 02 వ తేది వరకు మీ ఇంటి వద్దకు వచ్చినపుడు ప్రతి ఒక్కరు మీయొక్క సమాచారమును ఇవ్వవలసినదిగా కోరారు. కావున మునిసిపాలిటి పరిధిలో గల ప్రజలందరూ ఈ సర్వేలో పాల్గొని సమాచారం ఇవ్వవలసినదిగా కోరడమైనది.పి 4 అనగా పీపుల్, ప్రైవేట్, పబ్లిక్ పార్టనర్ షిప్ ద్వారా టాప్ 10% తెలుగు ప్రవాసులు మరియు అధిక వ్యక్తుల ద్వారా సమాజంలో ఉన్న 20% అత్యంత నిరుపేదల అభివృద్ధికి పి 4 మోడల్ ఉపయోగపడుతుంది. పి 4 మోడల్ ని ఉపయోగించి పేద కుటుంబాలకు సంపద సృష్టించడం, ప్రథమ 10 % అధిక సంపన్నులు వెనుకబడిన 20% ప్రజలకు తోడ్పాటు అందజేయడం. ఒకే కుటుంబం ఒక పారిశ్రామికవేత్త– ప్రతి ఇంటిని వృద్ధి కేంద్రంగా మార్చడం, కుటుంబ సాధికారతలో భాగస్వాములుగా హెచ్ ఎన్ ఐ లు మరియు ప్రవాసాంధ్రుల సహకారంతో పేదరికంలోని సమాజాన్ని సాధించడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు

## నీ వార్డుకు రాజీనామా చెయ్ గెలకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటాం

### నీటి సమస్య లేదు అని చైర్మన్ చెప్పడం హాస్యాస్పదం – మట్కా జూదలపై ఉక్కు పాదం మోపింది బీటెక్ రవి
### పులివెందుల అభివృద్ధి ఎవరికోసం – రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధి లోని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ నీ వార్డులోని నీవు రాజీనామా చెయ్ మేం గెలవకపోతే రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధమేనని సవాల్ విసిరిన రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ పులివెం దులలో అభివృద్ధి జరిగింది ఎవరికోసం,వైకాపా నాయకులు రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు మార్చి పెట్టడంలో అభివృద్ధి జరిగింది. ఇద్దరు ముఖ్యమంత్రులు ఉన్నప్పటికీ పులివెందుల తాగునీటి సమస్య తీర్చకపోవడం అభివృద్ధి ఏమిటో మీరే చెప్పాలి.నీటి సమస్య లేదని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ చెప్పడం హాస్యాదపదం. పులివెందుల మున్సిపా లిటీ పరిధిలోని నగిరిగుట్ట బాక్రాపురం ఒక్కసారి నీటి సమస్య ఉందో లేదో చైర్మన్ తెలుసుకోండి,తాగునీటి సమస్య పట్టించుకోమంటే గరండాల వంక సుందరీకరణ పేరిట కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేశారు. మున్సిపల్ రూముల పేరిట ఉన్న రూములను తొలగించి మరలా కట్టి డబ్బు లను దుర్వినియోగం చేశారు. 23వ వార్డులో పోటీ చేయవలసిన అవసరం లేదు, నీ వార్డులో రాజీనామా చెయ్ నేను గెలవకపోతే నేను మా ఇన్చార్జి బీటెక్ రవి రాజకీయ సన్యాసం తీసుకుంటాం. మట్కా జూరాల పై ఉక్కు పాదం మోపింది మా ఇన్చార్జ్ బీటెక్ రవి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికా రంలో ఉన్నప్పుడు మట్కా స్థావరాలను నిర్వహించింది ఎవరో ఒకసారి గుర్తు తెచ్చుకోండి. మట్కా పంచాయతీలను చేసింది ఎవరో ఒక్కసారి గుర్తు తెచ్చుకోవాలి చైర్మన్ ,మట్కా డబ్బులతోనే అధికారంలో ఉన్నంతకాలం ఫ్లెక్సీ లు కట్టించుకున్న వారు ఎవరో ఒక్కసారి గుర్తుతెచ్చుకోండి అని హితువు పలి కారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఖాసిం వల్లి, బాబా ఫక్రుద్దీన్ ,ఉలిమెళ్ళ బాబు, మునయ్య ,సమద్, తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చపాడు గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఆర్డీవో సాయి శ్రీ

చాపాడు మేజర్ న్యూస్ : గ్రామ సదస్సులలో భాగముగా శుక్రవా రం చాపాడు మండలంలోని పిచ్చపాటి గ్రామంలో జమ్మలమడుగు ఆర్డివొ ఏ.సాయి శ్రీ పాల్గొన్నారు. అనంతరము ఆర్డివో మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే భూముల కోల్పోయిన రైతులను వెంటనే గుర్తించాలని వారికి సంబంధించిన రికార్డులను పరిశీలించి త్వరగా ఫైల్ తయారు చేసి పంపాలని కోరారు. ముందుగా ఎఫ్ఎల్ఆర్ లో నమోదు కాబడిన భూములకు డీకేటి పట్టాలి ఇవ్వడం జరిగిందని. డీకేటి పట్టాలు ఇచ్చిన తర్వాత అవి గయాలి భూముల కింద నమోదు కావని అధికారులకు సూచించారు. అనంతరం ఆర్డీవో సాయి శ్రీ అల్లాడుపల్లి శ్రీ వీరభద్ర స్వామిని దర్శించుకుని స్వామి వారి ఆశీర్వాదం తో పాటు తీర్థ ప్రసాదాలు ఎందుకున్నారు .ఈ కార్యక్ర మంలో ఎమ్మార్వో రమ కుమారి, ఆర్ ఐ రవిశంకర్ రెడ్డి, వీఆర్వో సుబ్బన్న, రెవిన్యూ సిబ్బంది. గ్రామ సర్పంచ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను రక్షించుకోవడం బాధ్యత

### డాక్టర్ ఎన్.తులసిరెడ్డి – ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం





వేంపల్లె మేజర్‌న్యూస్: మాతృభాష తెలుగును రక్షించు కోవడం మనందరి భాధ్యతని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాన్ని పురస్కరిం చుకుని తెలుగు పండితులు ధర్నారెడ్డి, కృష్ణవేణి, పద్మజ, వెంకటరమణ, బ్రహ్మానందయ్య లను శాలువతో ఘనంగా సత్కరించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ మనుషుల మధ్య అనుబంధాలు పెంచడంలో మాతృభాష ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. మాతృభాష తల్లిపాలైతే, ఇతర భాషలు పోతపాలతో సమానమన్నారు. అలాగే పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జీఓ జారీ చేయడం చారిత్రక తప్పిదమని, తెలుగుభాష మన వారసత్వ ఆస్తి, దీన్ని కాపాడుకోవడం మనందరి భాధ్యత అన్నారు. తెలుగు మాధ్యమంలో చదివిన వారికి విద్యా, ఉద్యోగాల్లో 3 శాతం అదనపు మార్కులు కలపాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వరరెడ్డి, తులసిరెడ్డి సతిమణి అలివేలమ్మ, మస్తాన్ వలి, నాయకులు సుబ్రమణ్యం, చెన్నకేశవ, అమర్, ఉత్తన్న, బద్రీ, వెంకటేష్, బాషా, రమణ, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లోకనుమరుగవుతున్న హ్యాండ్ బోర్లు పట్టించుకోని ఎంపీడీవో



కాశినాయన మేజర్‌న్యూస్: అవధూత కాశి నాయన మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న త్రాగునీటి బోర్లు పై రోజు రోజుకు నుమరుగవు తున్నాయని మం డలవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అవధూత కాశి నాయన మండలంలో17 గ్రామ పంచాయతీలు ఉండగా అత్యధిక అత్యధిక భాగం దళిత బడుగు బలహీన వర్గాల కాలనీలలో ఉండే త్రాగునీటి బోర్లు చెడిపోయి ప్రభుత్వ అధికారు ల నిర్లక్ష్యం వల్ల వాటికి మరమ్మతులు చేయించడంలో అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని మండల ప్రజలు వాపోతున్నారు. రానున్న వేసవికాలంలో ప్రజలతో పాటు పశు పక్షాదులు నీటి కోసం అల్లాడి పోవాల్సిందేనా అంటూ మండల ప్రజలు ప్రభుత్వాధికారులపై మండిపడుతున్నారు మండలంలోని అధికారులైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి గాని పంచాయతీ కార్యదర్శులు గానీ ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది గానీ పట్టినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ప్రజాసంఘాలు మేధావులు ప్రజలను చైతన్యపరచి అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలంటూ ప్రజలను చేయుచున్నవంచం చేస్తున్నారన్న విషయం తెలిసిందే. మండల అభివృద్ధి అధికారులు టెక్నికల్ ఇంజనీర్లు ప్రభుత్వ సిబ్బంది గ్రామాల వైపు వెళ్లడం లేదన్న ఫిర్యాదులు అందుతున్నాయి ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు చర్యలు తీసుకొని ప్రజలతోపాటు పశుపక్షాదుల కి మండలంలోని చేతి బోర్ లకు మరమ్మతులు చేపట్టి వెంటనే ప్రజల దాహార్తిని తీర్చాలని మండలవాసులు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

### ప్రిన్సిపాల్ జి వినోద్ కుమార్




కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం లోని సి ఎస్ ఎస్ ఆర్, ఎస్ ఆర్ ఆర్ ఎమ్ డిగ్రీ, పీజీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వినోద్ కుమార్ హాజరయ్యారు. ప్రపంచ దేశాలలోని భాషలలో తెలుగు భాష కూడా తన ప్రాచీనతను, ఉనికిని నేటికీ నిలుపుకున్నదంటే తెలుగు ప్రజలుగా మనము ఎంతో గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా ఆయన తెలిపాడు. ప్రపంచా న్ని సందర్శించాలి అంటే ఆంగ్లభాషా గవాక్షం నుంచి దర్శించాలి అని కళా శాల ఐక్యూఏస్ఈ కోఆర్డినేటర్ వినయ్ తెలియజేశారు. భాషా ప్రాతిపదికన ఏర్పడిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ పల్లా కృష్ణ తెలుగు భాష గురించి గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని కొనియాడారు. అంతర్జాతీయంగా మాతృభాషల యొక్క ప్రాధాన్యాన్ని యునెస్కో గుర్తించి 2000 ఫిబ్రవరి 21వ తేదీ నుండి ప్రతి దేశం కూడా అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం నిర్వహించాలని తెలిపిందని, అప్పటినుండి ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎం.లక్ష్మయ్య తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై. నాగశిల్పాదేవి, శిరీష, ఎన్సిసి లెఫ్టినెంట్ పి.ప్రదీప్ కుమార్, ఇతర శాఖల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నిద్రమత్తులో డ్రైవర్ - బ్రిడ్జిపై నుంచి కింద పడిన లారీ..

వల్లూరు మేజర్ న్యూస్ : కడప తాడిపత్రి జాతీయ రహదారి వల్లూరు మండల పరిధిలోని గోటూరు గ్రామ సమీపాన బ్రిడ్జి పైనుంచి కిందపడిన కంటైనర్ లారీ, పోలీసులు ఇచ్చిన వివరాల మేరకు మహారాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కు సంబంధించిన కంటైనర్ లారీ చెన్నై నుంచి బాంబేకి వెళ్తుండగా కడప జిల్లా వల్లూరు మండల పరిధిలోని గోటూరు గ్రామం జాతీయ రహదారిలో డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంతో బ్రిడ్జిపై నుంచి శుక్రవారం తెల్లవారుజామున 5:30కి అదుపుతప్పి కింద పడడం జరిగిందన్నారు, కంటైనర్ లారీలో డ్రైవర్ శివానంద సంజయ్(28), క్లీనర్ సంతోష్ లు ఉన్నారన్నారు, వల్లూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్వల్ప గాయా లైన డ్రైవర్, క్లీనర్ ను 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్‌కు తరలించి విచారణ చేపట్టారని తెలిపారు..

## కుక్కలను నియంత్రించాలని కోరుతు ఎగువ రామాపురం పంచాయితీ సెక్రటరీకి వినతి



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని ఎగువ రామాపురం గ్రామంలో కుక్కలను ఎక్కువ అయ్యానని గ్రామ పంచాయితీ అధికారులు నియంత్రించాలని గ్రామస్తులు శుక్రవారం పంచాయితీ కార్యాలయం లో పంచాయితీ సెక్రటరీ హరిబాబుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామములో కుక్కలు అత్యధికంగా ఉన్నాయి .చిన్న పిల్లలు, ఇంట్లో నుంచి బయటకు రావాలన్న , స్కూల్ వెళ్ళనన్న విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ మధ్య కాలంలో సుమారు 20మందికి పైగా కుక్క కాటుకు గురైయ్యారు అని గ్రామస్తులు తెలిపారు. గురువారం ఇద్దరు చిన్నారులపై కుక్క దాడి చేసిన చిన్నారులను కలస పాడు మండల ఆరోగ్యం కేంద్రం విద్య సిబ్బంది వారు వచ్చి విద్యార్థి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయం పై మండల విద్య అధికారి డా , శైలజ ను వివరణ కోరగా వారు మాట్లాడుతూ మండలంలో అత్యధికంగా ఎగువ రామాపురం , తెల్లపాడు నుంచి అధిక సంఖ్యలో కుక్కకాటు కేసులు వస్తున్నాయన్నారు. తమ దగ్గర కుక్క కాటు వ్యాక్సిన్ ఎలాంటి కొరత లేదన్నారు. విద్యార్థులు , స్థానికులు కుక్కలతో జాగర్తగా ఉండాలన్నారు

## తెలుగు భాషను సంరక్షించుకుందాం

### జిల్లా ఉప విద్యాశాఖ అధికారి మీనాక్షి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: తెలుగు భాషను మనందరం పరిరక్షించుకోవాలని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి తెలిపారు. శుక్రవారం వైభవోపేతంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు స్థానిక బాలుర జూనియర్ కళాశాల నందు నిర్వహించారు. పెద్దముడియం, మైలవరం, జమ్మలమడుగు మండలాలలోని పదో తరగతి విద్యార్థులకు తెలుగు భాషా ఉపాధ్యాయ సమైక్య తరపున ప్రతిభా పరీక్ష నిర్వహించారు. మూడు మండలంలోని 23 ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యి ప్రతిభా పరీక్షను రాయడం జరిగింది. ఈ ప్రతిభా పరీక్షలో ఉత్తీర్ణత విజేతలకు ఉప విద్యాశాఖ అధికారి మీనాక్షి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు భాషతో పాటు మిగిలిన భాషలు నేర్చుకున్నప్పటికీని కూడా తెలుగు భాషను మనము కాపాడుకోవాలని, తెలుగు భాష అమ్మ లాంటిదని ఆమె తెలుగు భాషను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల మండల విద్యాశాఖ అధికారులు చౌడయ్య, రమణారెడ్డి, చంద్రశేఖర్ రావులు, చిట్టి బాబులు, మూడు మండలాల తెలుగు బాషోపాధ్యాయులు నాగేంద్ర, భాస్కర్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం




వేంపల్లె, మేజర్‌న్యూస్:అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కళాశాల తెలుగు శాఖ విభాగం ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య వ్యక్తగా ప్రిన్సిపాల్ డాక్టర్ యోగాంజనేయులు పాల్గొని మాట్లాడారు. మాతృభాషకు ఆయువు పోయడం ద్వారా ఆయా జాతుల మనుగడకు దోహదం చేసినవారవుతామని తెలిపారు. అలాగే అధ్యాపకురాలు డాక్టర్ నాగలక్ష్మిదేవి మాట్లాడుతూ బిడ్డ ఎదుగుదలకు అమ్మపాలు ఎంత అవసరమో, ఆ బిడ్డ వికాసానికి మాతృభాష కూడా అంతే అవసరమన్నారు. ఓ వ్యక్తి సంపూర్ణ వికాసానికి తోడ్పడేది మాతృ భాష ఒక్కటేనన్నారు. అమ్మ ప్రేమ కన్నా తియ్యనైనది, మాతృభాష కన్నా మధుంమైనది మరొకటి లేదన్నారు. అంతేకాకుండా అధ్యాపకురాలు మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ పరభాషను ప్రేమించాలి..మాతృభాషను గుండెల్లో పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిలారెడ్డితో కాంగ్రెస్ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డి



వ్రులివెందుల, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ పిసిసి రథసారది వై ఎస్ షర్మిలా రెడ్డిని పులివెందుల కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డిని పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోటస్ పాంట్ లోని ఆమె నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి దుష్యాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని పార్టీ విషయాలను ధ్రువ కుమార్ రెడ్డిని అడిగి ఆమె తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని ధ్రువ కుమార్ రెడ్డికి తెలిపారు. తదనంతరం ధ్రువకుమార్ రెడ్డికి జన్మదీన శుభకాంక్షలు వైయస్ షర్మిల రెడ్డి తెలిపారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర మఠం లో మార్చి 3 న తలనీలాల వేలంపాట

### వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు
### దేవస్థాన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజి



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ : కడపజిల్లా కందిమల్లాయపల్లె లో వెలసిన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానము నందు భక్తులు సమర్పించు తలనీలాల వేలంపాట 03/03/2025 సోమవారము ఉంటుందని బ్రహ్మంగారి దేవస్థాన ఫిట్ పర్సన్ శంకర్ తెలిపారు ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి భక్తులు సమర్పించిన తల వెంట్రుకలు వసూలు చేసుకొని హక్కునకు వేలం పాట లో పాల్గొన్న దలచిన వారు నేరుగా దేవస్థానం వారికి డి డి ల రూపంలో 25 లక్షల రూపాయలు చెల్లించవలయును అని, అలాగే వెబ్సైట్ ద్వారా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఇపిఆర్‌ఓసియుఆర్‌ఈయంఇ యన్ టి. జి ఓ వి.ఇన్ నందు నమోదు చేసుకోవచ్చు. కాబట్టి నేడు అనగా 22/02/2025 శనివారము నుండి 03/03/2025 సోమవారం ఉదయం 10 గంటలకు వెబ్సైట్ క్లోజ్ ఔతుందని ఆయన తెలిపారు, ఈ వేలంపాట దక్కించుకున్న వారికి 01/06/2025 నుండి 31/05/2026 వరకు ఒక సంవత్సరం మాత్రమే హక్కు ఉంటుందని ఆయన తెలిపారు. ముఖ్యముగా సరైన బిడ్ రాని యడల వేలం పాట నిలుపుదల చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని ఎవరికి కారణం చెప్పకుండానే దేవస్థాన ఫిట్ పర్సన్ కు మేనేజర్ కు అధికారం కలదని ఆయన తెలిపారు. కావున పై విషయాలు భక్తులు, టెండర్ దారులు గమనించి డిపాజిట్ చేయవలెనని ఆయన తెలిపారు

## పి 4 సర్వేకు ప్రజలు సహకరించండి

### ఎంపీడీవో రమణారెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) సర్వేకు ప్రజల సహకరించాలని పోరుమామిళ్ల మండల ఎంపీడీవో రమణారెడ్డి కోరారు. పోరుమామిళ్ల మండలంలోని రజా సాహెబ్ పేటలో జరుగుతున్న పి 4 సర్వేను ఎంపీడీవో శుక్రవారం పరిశీలించారు. పి 4 సర్వేను ప్రజలందరూ చేయించుకోవాల్సిందిగా ఆయన కోరారు. నిరుపేద ప్రజలకు, సామాజికంగా ఆర్థికంగా బలోపేతమైన వ్యక్తుల నుంచి ఆర్థిక, మౌలిక సదుపాయలు కల్పించడం సర్వే ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ప్రస్తుతము ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అన్ని యధాతథంగా కొనసాగుతాయని, సర్వేకు వాటికి ఎటువంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా సచివాలయ సిబ్బంది మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ వారి సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. మండలంలోని ప్రజలందరూ ఈ సర్వేలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆర్థిక రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి

### దళిత నాయకులు



కడప, మేజర్‌న్యూస్ :ఆర్థిక సంవత్సరపు రాష్ట్ర బడ్జెట్ లో ఎస్సీ, ఏస్టీ లకు బ్యాంక్ లింక్ లేకుండా కార్పొరేషన్ ద్వారా 85శాతం సబ్సిడీ పై లోను మంజూరు కోసం భూమి లేని ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి మంజూరు కై ఆంధ్ర ప్రదేశ్ దళిత మిత్ర సంఘం చర్చ వేదిక నిర్వహించారు.ఆంధ్ర ప్రదేశ్ దళిత మిత్ర సంఘం ఆర్థిక సంవత్సరపు రాష్ట్ర బడ్జెట్ లో ఎస్సీ, ఏస్టీ ల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ ఒక చర్చా వేదికను నిర్వహించింది. ఈ వేదికలో రాష్ట్ర ప్రభుత్వం దళితులకు బ్యాంక్ లింక్ లేకుండా కార్పొరేషన్ ద్వారా 85శాతం సబ్సిడీపై లోను మంజూరు చేయాలని, అలాగే భూమి లేని ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి మంజూరు చేయాలని పలు ప్రతిపాదనలు ఉంచారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కైపు రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాలపై ప్రాధాన్యం ఇస్తే దళితుల జీవనస్థాయికి మంచి మార్పు రాబోతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.ఏ సత్తార్, చేతి వృత్తుల ఐక్య వేదిక జాతీయ నాయకుడు అవ్వారు మల్లికార్జున, మహాజన రాజ్యం పార్టీ వ్యవస్థాపకులు సంగటి మనోహర్,బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సగిలి గుర్రప్ప,హ్యూమన్ రైట్స్ కన్వీనర్ జే.వి రమణ సీపీఐ ఎంఎల్ లిబరేషన్ నాయకుడు బందేల ఓబయ్య,ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకుడు పుల్లయ్య, మాల మహానాడు రాష్ట్ర నాయకుడు వినోద్,ప్రముఖ హైకోర్టు న్యాయవాది అమీన్ పీర్, కొత్తపల్లి ఎల్లయ్య, ఏపీ దళిత మిత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు కైపు బాబు, ఉపాధ్యక్షుడు సుబ్బారాయుడు, కార్యదర్శి ఏంగొల్ల గుఱ్ఱప్ప, పసుపుల మనోహర్,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శిగా దాదిరెడ్డి భాగ్యమ్మ



చెన్నూరు మేజర్ న్యూస్: వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా మండలంలోని బలసింగాయపల్లి గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకురాలు దాదిరెడ్డి భాగ్యమ్మ నియమితులయ్యారు.మాజీ ముఖ్యమంత్రి,వైసీపీ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్బంగా భాగ్యమ్మ మాట్లాడుతూ పార్టీ తన సేవలను గుర్తించి వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించడం ఆనందంగా ఉందన్నారు.వైసీపీలో తనకు రాష్ట్ర స్థాయి పదవిని కల్పించిన పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు.ఈ సందర్బంగా శుక్రవారం వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డిని మర్యాదకపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే నా నియామకానికి సహకరించిన ఎంపీ అవినాష్ రెడ్డి,కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పి.నరేన్ రామాంజుల రెడ్డి,మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర పదవితో పార్టీకి సేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.పదవీతో నాకు మరింత బాధ్యత పెరిగిందన్నారు.అలాగే రాష్ట్ర అనుబంధ విభాగాల్లో మండలంలోని శివాలపల్లికి చెందిన బీసీ సీనియర్ నాయకునికి చోటు దక్కింది.ఎన్నో ఏండ్లుగా పార్టీకి విశిష్ట సేవలందించిన ఆదిమూలం వెంకట శివయ్య యాదవ్ ను రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా పార్టీ అధినేత నియమించారు.దింతో ఆయన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి కృత్జతలు తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని మరోసారి నిరూపితమైందన్నారు. నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృత్జతలు తెలిపారు.మండలానికి చెందిన ఇద్దరికీ పార్టీలో రాష్ట్ర స్థాయి పదవులు రావడంతో నాయకులు,కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా, నామాటే వేద వాక్కు: బత్యాల చంగల్ రాయలు

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలం లోని మూడు కోట్లు విలువ చేసే స్థలాన్ని ఉర్లగడ్డపోడు అరుంధతివాడ గ్రామ ప్రజలకు ప్లాటు రూపంలో పంపిణీ చేశారు. అర్హులైన నూట రెండు మందికి డిప్ పద్ధతిలో ఇంటి పట్టాలు అందజేసిన మాజీ ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు తన జన్మదినానికి ఇచ్చిన మాట ప్రకారం రైల్వేకోడూరు మండలం ఉర్లగడ్డపోడు అరుంధతి వాడలో నివాసముండి ఇంటి పట్టాలకు అర్హులైన పేదలకు



వారికి సొంత నిధులతో సుమారు మూడు కోట్ల పైన విలువ చేసే మూడు ఎకరాల స్థలాన్ని కొని 2.5 సెంటు చొప్పున ఇంటి జాగాలను వేసి వాటికీ రోడ్లు, కరెంట్, ఇంటింటికి త్రాగునీటి కులాయి ఏర్పాటు చేసి శుక్రవారం రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణ మండపం నందు డిప్ పద్ధతిలో ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉర్లగడ్డపోడు అరుంధతి వాడ గ్రామస్తులు బత్యాల చంగల్ రాయలును శాలువా గజమాలతో ఘనంగా సత్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ఇంత విలువైన స్థలాన్ని మా కోసం కొని ఇల్లు లేని అర్హులైన వారందరికీ ఇంటి స్థలాన్ని అందజేయడం చాలా సంతోషంగా ఉందని మా గ్రామస్తులందరూ ఆయనకుఎల్లవేళలారుణపడి ఉంటామని అన్నారు.

# భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

### అన్నమయ్య జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్ర నాయక్ వెల్లడి



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం గత కొన్ని రోజుల నుండి మండల వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మండలంలో వేగవంతంగా జరుగుతుంది ఫార్మర్ రిజిస్ట్రేషన్ యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడంలో అధికారులు సఫలీకృతమయ్యారు. కొన్ని సచివాలయాల్లో సిబ్బంది లేనప్పటికీ సమిష్టి కృషి వల్ల ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్నది నేడు సికందులవారిపల్లి నాగవరం సచివాలయాలను జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ సందర్శించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించడం జరిగింది ఆయన వ్యవసాయ శాఖ అధికారుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ కచ్చితంగా ప్రతి రైతుకు రిజిస్ట్రేషన్ చేయాలని ఆయన కిందిస్థాయి సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమం వల్ల అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయని పీఎం కిసాన్ మొదలుకొని ప్రభుత్వం నుండి వచ్చే అన్ని రకాల సబ్సిడీలు ఇన్సూరెన్స్ సంబంధించిన విషయాలు రైతు భరోసా లాంటి పథకాలకు ఈ రిజిస్ట్రేషన్ ముఖ్యమైన భూమిక పోషిస్తుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏడిఏ కవిత మండల వ్యవసాయ అధికారి సందీప్ సచివాలయ అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్యాలను అధిగమించేందుకు ఓపిక,సహనం ఎంతో ముఖ్యం

### – మిట్స్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి – ఘనంగా ప్రారంభమైన అశ్వ-2025 టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు అశ్వ- 2025 జాతీయస్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ కార్యక్రమం శుక్రవారం రాత్రి ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమాన్ని కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ నాదెళ్ల విజయభాస్కర్ చౌదరి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సినీ గాయకులు సమీర భరద్వాజ్,దీపు మరియు హారిక నారాయణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండంట్ డాక్టర్ విజయ భాస్కర్ చౌదరి మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి ఎంతో భవిష్యత్ ఉందనన్నారు. హక్కును వినియోగించుకోవాలని,మనకు ఉన్న ఆయుధం అదేనని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు దేశ భవిష్యతు మనలాంటి యువత చేతిలోనే ఉంటుందని ఆయన అన్నారు. యువత అనుకుంటే ఏదైనా సాధించవచ్చునన్నారు. ఒడిదొడుకులను విద్యార్థులకు వివరిస్తూ,ప్రతి ఒక్కరికి ఓపికా,సహనం చాలా అవసరమన్నారు. విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయనిపైకి రావడమే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని,భవిష్యత్తును తీర్చిదిద్దుకోడానికి అధ్యయనం, అబ్యాసం,శిక్షణ,పరిశోధన ప్రత్యేక నైపుణ్యాలు అవసరమన్నారు. విద్యార్థులు తమ లక్షాలను సాధించడానికి ప్రయత్నాల్లో కొన్ని ఒడిదుడుకులు ఎదురైనా చివరిగా లక్ష్యం సాధించాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ ఎంతో ముఖ్యమని,ఈ విద్యార్థి దశను మనం ఆస్వాదించాలని,మనకు మళ్లా కావాలన్నా రానిది విద్యార్థి దశ అని అన్నారు. కావున ఆనందంగా విద్యార్థి దశను ఎంజాయ్ చేయండి అని విద్యార్థులతో అన్నారు. మిమిక్రీ ఆర్టిస్ట్ ఆర్ జె సూర్య విద్యార్థులను తమ మిమిక్రీతో అలరించారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎంతో మంది దేశ విదేశాల్లో ఉన్నత స్థానాలలో ఉన్నారని, విద్యార్థులకు అపారమైన ఉపాది,ఉద్యోగ అవకాశాలు పారిశ్రామిక రంగాల్లో ఉన్నాయని సకాలంలో వాటిని ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి తమ నూతన ఆలోచనలతో ఉద్యోగం చేసే స్థాయి నుండి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగారన్నారు. విద్యార్థులు టెక్నాలజీ రంగంలో నైపుణ్యాలను పెంచుకోవాలని, ప్రపంచంలో ఈ స్థాయిలోనైనా,ఎక్కడైనా రాణించవచ్చన్నారు. క్రమ శిక్షణ కలిగిన వారు ఆశించిన లక్ష్యాన్ని చేరుకుంటారన్నారని ఆయన అన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి అశ్వ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సింగర్స్ పాడిన పాటలతో అలరించారు. అనంతరంనాదెళ్లద్వారకనాథ్ప్రెసిడెంట్ ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,కన్వీనర్ డాక్టర్ కమల్ బాషా తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక, డ్యాన్స్ మరియు ఇతర కార్యక్రమాలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి.